www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 166 సోమవారం, నవంబర్ 02, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

దీపావళికి ముందే ధరల బాదుడు

- వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై మరో రూ.10 పెంపు


2లో

నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

● దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ● వర్షపాతం లోటు తప్పదంటున్న భారత వాతావరణ శాఖ


2లో

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

మురసు తుఫానును ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది రాక



అమరావతి, నవంబర్ 01: మురసు తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత జిల్లాలకు సిబ్బంది, యంత్రాలు, సామగ్రిని ముందుగానే తరలించాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్న 48 గంటల్లోనే మిగతా2లో...

ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

రాంలీలా మైదానంలో ఓట్ బచావోదేశ్ బచావో సభ

తెలుగు రాష్ట్రాల నుంచి 8 వేల మంది హాజరు



2లో

ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్


2లో

92 పట్టణ స్థానిక సంస్థల్లో ఓటింగ్ పూర్తి

తుది పోలింగ్ శాతం సోమవారం ప్రకటిస్తామన్న ఎన్నికల సంఘం

నవంబర్ 3న ఓట్ల లెక్కింపు.. 10,262 మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న ఓటర్లు

మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

● దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర ● 'రాంలీలా' వేదిక సందేశాన్ని గ్రామాలకు తీసుకెళ్లండి: సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



న్యూఢిల్లీ, నవంబర్ 01: నరేంద్ర మోడీని ఓడించేందుకు కాంగ్రెస్ వానర సైన్యం పోరాడుతోందని, ఈ పోరాటంలో విజయం సాధించే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ నుంచి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను వానర సైన్యంగా అభివర్ణించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో' నినాదంతో బీజేపీ నేతలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి మోడీ రెండుసార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలని భావించారని విమర్శించారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును తొలగించేందుకు ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే 13.50 కోట్ల ఓట్లు తొలగించారని, మరో 20 కోట్ల ఓట్లు తొలగించేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ పలు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 'ఓట్ బచావోదేశ్ బచావో' ర్యాలీ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు నాంది అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మిగతా2లో...

పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

● ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు ● బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా? మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్


2లో

రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయకపోవడంతోనే రాష్ట్రంలో కరవు పరిస్థితులు

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ



ఆదిలాబాద్, , నవంబర్ 01: రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడినవి కావని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేని పాలన ఫలితమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. సుమారు 35 లక్షల ఎకరాల్లో వానాకాలం పంటకు నష్టం వాటిల్లిందని, 750 టీఎంసీల నీటిని వృథాగా మిగతా2లో...

ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి


2లో

ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి.. సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

ఢిల్లీ వీధుల్లో ఇండియా కూటమి గర్జన!

న్యూఢిల్లీ, నవంబర్ 01: ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావోదేశ్ బచావో' భారీ బహిరంగ సభతో ఢిల్లీ జనసంద్రమైంది. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, నిరసనకారులతో రాంలీలా మైదానం, కన్నాట్ ప్లేస్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మధ్యాహ్నం మింటో రోడ్ జంక్షన్ నుంచి సభా ప్రాంగణం వరకు నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఓట్ బచావోదేశ్ బచావో', 'ఓట్ చోర్‌గద్దీ ఛోడ్' నినాదాలతో మద్దతుదారులు హోరెత్తించారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తదితర నేతలు ఓపెన్ టాప్ వాహనాల్లో ర్యాలీకి చేరుకున్నారు. ప్రియాంకాగాంధీ, ఫరూక్ అబ్దుల్లా, తేజస్వి యాదవ్, సంజయ్ రౌత్, సుప్రియా సూలే తదితరులు కూడా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా వివిధ రాష్ట్రాల మద్దతుదారులు సంప్రదాయ దుస్తులు, జానపద నృత్యాలు, డప్పు వాయిద్యాలతో నిరసన తెలిపారు. **తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలింపు** సభకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 8 వేల మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. దీంతో తెలంగాణ, ఏపీ భవన్‌లు కిటకిటలాడాయి. తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ భవన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీ సమయంలో సీపీఐ నేత డి. రాజా అస్వస్థతకు గురికాగా, రాహుల్‌గాంధీ తన కాన్వాయ్‌ను నిలిపి ఆయనను ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. భారీ సభ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. సుమారు 10 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.

ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

అమరావతి, నవంబర్ 01: ఆంధ్రప్రదేశ్‌లో 92 పట్టణ స్థానిక సంస్థలకు ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు పూర్తయింది. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 99.35 లక్షల మంది ఓటర్ల కోసం 11,378 పోలింగ్ కేంద్రా లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు 48.03 శాతం పోలింగ్ నమోదైనట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ సిబ్బంది నుంచి పూర్తి వివరాలు అందిన అనంతరం తుది పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని తెలిపారు. విజయ వాడ నగరపాలక సంస్థ 55వ డివిజన్‌లో సాంకేతిక కారణాలతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం కావడం తో రాత్రి 7.30 గంటల వరకు ఓటింగ్‌కు అనుమతి ంచారు. **చెదురుమదురు ఘటనలు.. 275 కేసులు** కడప, కర్నూలు, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ సందర్భంగా సుమారు 40 ఘటనలు నమోదైనట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు 275 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వెల్లడించారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలి ంచి, ఆధారాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు.**3న ఓట్ల లెక్కింపు** ఈ ఎన్నికల్లో మేయర్, చైర్‌పర్సన్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన 10,262 మంది అభ్యర్థుల భవి తవ్యం బ్యాలెట్ పెట్టెల్లో భద్రంగా ఉంది. నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ప్రజాస్వామ్యం ఖూనీ: జగన్

ఓటర్ల అడ్డగింత.. వైసీపీ ఏజెంట్లు, అభ్యర్థులపై దాడులు

బూత్‌లలో ఏజెంట్లు లేకుండా ఎన్నికలా?

మీడియాపైనా దాడులు జరిగాయి: జగన్



పులివెందుల, నవంబర్ 01:పోలీసుల సహకారంతో టీడీపీ నాయకులు పోలింగ్ కేంద్రాలను ఆక్రమించి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పలు పోలింగ్ కేంద్రాలను టీడీపీ కార్యకర్తలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వైసీపీ ఏజెంట్లను కేంద్రాల్లోకి అనుమతించడం లేదని, ఓటు వేసేందుకు వచ్చిన వారిని ఇప్పటికే ఓటు వేశారంటూ వెనక్కి పంపుతున్నారని తెలిపారు. వైసీపీ చైర్మన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మపై దాడి చేశారని, కౌన్సిలర్ అభ్యర్థులను పోలీసులు స్టేషన్‌కు తరలించారని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులపైనా దాడులు జరిగినట్లు ఆరోపిం చారు.ఈ ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు జగన్ తెలిపారు. సుమారు 70 మంది ఏజెం ట్లతో కలిసి మున్సిపల్ రిటర్నింగ్ అధికారిని కలసి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. పులివెందులతో పాటు కడప, జమ్మలమడుగు, మదనపల్లె, తాడిపత్రి, చీమకుర్తి మున్సిపాలిటీల్లోనూ దౌర్జన్యాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పేర్కొంటూ, ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

మురసు తుఫాన్ ఎఫెక్ట్.. తెలంగాణకు భారీ వర్ష సూచన!

ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. మరో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్‌లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం



హైదరాబాద్, నవంబర్ 01: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే అక్టోబర్ 28న 'అర్నబ్' తుఫాన్ తీరం దాటగా, వారం రోజులు గడవకముందే మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై పడనుంది. సోమ, మంగళవారాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.**ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్** మురసు తుఫాన్ ప్రభావంతో ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.**మంగళవారం అత్యంత భారీ వర్షాలు**మురసు తుఫాన్ నెల్లూరునర్సాపూర్ మధ్య దక్షిణ కోస్తాంధ్ర తీరాన్ని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయంలోపు దాటే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. మంగళవారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. **హైదరాబాద్‌లోనూ వర్షాలు**రాజధాని హైదరాబాద్‌లో వచ్చే 48 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగవచ్చని వెల్లడించింది. ప్రజలు వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

దీపావళికి ముందే ధరల బాదుడు

న్యూఢిల్లీ, నవంబర్ 01:దీపావళి పండుగకు ముందే వాణిజ్య గ్యాస్ ధరలు పెరిగాయి. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ.10 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. నవంబర్ 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.2,820కు, హైదరాబాద్‌లో రూ.3,065కు చేరింది. వరుసగా మూడు నెలలుగా ధరలు పెరుగుతుండటంతో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై అదనపు భారం పడనుంది. గృహావసరాల వంటగ్యాస్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు.

నవంబర్‌లోనూ ఎండల తీవ్రత

న్యూఢిల్లీ, నవంబర్ 01:దేశంలో నవంబర్ నెలలోనూ ఎండల తీవ్రత కొనసాగనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. సాధారణంగా ఈ సమయంలో చలి ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అంచనా వేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలు ప్రాంతాల్లో అధికంగా ఉండనున్నాయని తెలిపింది. అక్టోబర్ 31న విడుదల చేసిన నెలవారీ వాతావరణ అంచనాల ప్రకారం హిమాలయ పర్వత ప్రాంతాల దిగువన ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. మరోవైపు నవంబర్‌లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. దీర్ఘకాల సగటు వర్షపాతంలో కేవలం 77 శాతం మాత్రమే నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది. దక్షిణ భారతదేశంలోనూ ఇదే పరిస్థితి ఉండనుందని, సాధారణంగా 118.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే ప్రాంతంలో ఈసారి 77 శాతం మాత్రమే వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో బలమైన ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతున్నాయని, నవంబర్, డిసెంబర్ నెలల్లోనూ ఇవి కొనసాగవచ్చని తెలిపింది. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరవు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

దెబ్బతిన్న 48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. అవసరమైతే తెలంగాణ, తమిళనాడు నుంచి అదనపు సిబ్బంది, పరికరాలను తెప్పించాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి 500 మంది సిబ్బంది వచ్చినట్లు మంత్రి తెలిపారు. తమిళనాడు కూడా సహకరించేందుకు అంగీకరించిందన్నారు.తుఫాను సహాయక చర్యల కోసం తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ పునరుద్ధరణకు సిబ్బంది, యంత్రాలు పంపాలని కోరారు. సోమవారం నుంచి ప్రతి నాలుగు నుంచి ఆరు గంటలకు తుఫాను పరిస్థితులపై బులెటిన్లు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

మోడీ పీఠం కూల్చే వరకు విశ్రమించం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఓటు చోరీ వ్యవహారంలో ప్రధాని మోడీ పాత్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఓటర్ల జాబితాలో అక్రమాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన తెలంగాణ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సముద్రంలోకి వదిలేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరాకు ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. మరోవైపు యూరియా కొరత, విద్యుత్ సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. సాగునీరు, పెట్టుబడి సాయం, ఎరువులు సకాలంలో అందక రైతులు నష్టాల పాలవుతు న్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వాటిని పట్టించు కోకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు సభకు ముందు కేటీఆర్ నేరడిగొండ, తలమడుగు మండలాల్లో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యలు, పంట నష్టాలకు పరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ రైతు గర్జన సభలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓబీసీ కులగణనపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

● ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక కాలమ్ కోసం తీర్మానం చేయాలి.. సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్, నవంబర్ 01:జనగణనలో ఓబీసీల కులగణన కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని, ఆదివాసీల మత నమోదుకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆది వారం బహిరంగ లేఖ రాశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన లెక్కలు లేకపోవడంతో వారికి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీల తరహాలో ఓబీసీల జనాభాను కూడా ప్రత్యేకంగా లెక్కించాలని సూచించారు. అలాగే ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంప్రదా యాలను గుర్తించి వారి మత నమోదుకు జనగణనలో ప్రత్యేక కాలమ్ కల్పించాలని కోరారు. ఈ రెండు అంశాలపై వేర్వేరు తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కవిత తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

ఫిరోజ్‌గూడలో బియ్యం దుకాణంపై అధికారుల మెరుపు తనిఖీలు.. తక్కువ తూకం, జీఎస్టీ ఎగవేత గుర్తింపు!

- 26 కిలోల బస్తాల్లో కిలోకు పైగా తక్కువ బియ్యం.. 569 బస్తాలకు జీఎస్టీ చెల్లించని వైనం
- యజమానిపై చర్యలకు అధికారుల నివేదిక

బాలానగర్ నవంబర్ 01 (పీపుల్స్ న్యూస్)
బియ్యం వ్యాపారంలో వినియోగదారులను మోసం చేస్తూ, ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న వ్యాపారులపై అధికారులు కొరడా ఝళిపించారు. బహిరంగ మార్కెట్‌లో కొన్ని రకాల బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ, తూనికలు--కొలతల శాఖ, పౌర సరఫరాల ప్రత్యేక తనిఖీ బృందం అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫిరోజ్‌గూడలోని ఓ బియ్యం దుకాణంలో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అధికారుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 31న బాలానగర్ మండలం, కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఫిరోజ్‌గూడ, ప్లాట్ నంబర్ 17లో ఉన్న ఎం/ఎస్ హనుమాన్ ట్రేడర్స్‌లో పంచ సాక్షుల సమక్షంలో సంయుక్త తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణంలో విక్రయిస్తున్న బియ్యం బస్తాలను పరిశీలించగా ప్రకటించిన బరువుకు, వాస్తవ బరువుకు మధ్య వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు.

-- 26 కిలోల బస్తాల్లో తక్కువ బియ్యం.....
భరణి సమ్రాట్ బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్న 26 కిలోల బియ్యం బస్తాలను తనిఖీ చేయగా ఐదు బస్తాల్లోనూ తక్కువ తూకం ఉన్నట్లు తేలింది. వీటి వాస్తవ బరువులు వరుసగా 25.240, 25.240, 25.190, 25.220, 25.210 కిలోలుగా నమోదయ్యాయి.అదేవిధంగా జై శ్రీరామ్ (స్టీమ్) బ్రాండ్‌కు చెందిన 26 కిలోల బియ్యం బస్తాలను పరిశీలించగా, ఐదు



బస్తాల్లోనూ తక్కువ బరువు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి బరువులు వరుసగా 25.110, 25.200, 25.100, 25.050, 25.100 కిలోలుగా ఉన్నట్లు వెల్లడించారు.

-- 569 బస్తాలకు పన్ను చెల్లించలేదని గుర్తింపు!.....!
దుకాణంలో నిల్వ ఉంచిన మొత్తం 569 బియ్యం బస్తాలకు సంబంధించి వర్తించే ఐదు శాతం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లించలేదని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.లైసెన్సులు లేకుండా వ్యాపారం.. రికార్డుల నిర్వహణలోనూ నిర్లక్ష్యం!దుకాణ నిర్వహణకు అవసరమైన చెల్లుబాటు అయ్యే, పునరుద్ధరించిన వ్యాపార అనుమతి పత్రం, కార్మిక శాఖ అనుమతి పత్రం లేకుండానే వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. అంతేకాకుండా దుకాణంలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన సరుకు నిల్వ వివరాల బోర్డులు, ధరల పట్టికలు ఏర్పాటు చేయకపోవడంతో పాటు నిల్వల వివరాలను నమోదు చేసే రిజిస్టర్లను కూడా నిర్వహించడం లేదని అధికారులు గుర్తించారు.యజమానిపై చట్టపరమైన చర్యలకు సిఫార్సు ఈ ఉల్లంఘనలకు సంబంధించి హనుమాన్ ట్రేడర్స్ యజమాని పి. హరిప్రసాద్ (తండ్రి: పి. శివకుమార్) బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. తక్కువ తూకంతో బియ్యం విక్రయించడం, పన్ను చెల్లింపులు, వ్యాపార అనుమతులు, తప్పనిసరి రికార్డుల నిర్వహణలో నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలను నమోదు చేశారు. ఈ మేరకు మెదక్ల్--మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరాల ఉప తహసీల్దార్ పంచనామా రూపొందించి, సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం దుకాణ యజమానిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. వినియోగదారులకు సరైన తూకంతో నాణ్యమైన సరుకులు అందించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవనే విషయాన్ని ఈ తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. తూకాల్లో మోసాలు, పన్ను ఎగవేతలు, అనుమతులు లేకుండా వ్యాపార నిర్వహణ వంటి అక్రమాలపై సంబంధిత శాఖలు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎలిమిల్ల రఘు



ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)
తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ములుగు జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా, ములుగు జిల్లా ప్రచార కార్యదర్శిగా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎలిమిల్ల రఘును నియమించడం జరిగింది.తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్ ఆదేశానుసారం, ములుగు జిల్లా అధ్యక్షులు రేండ్ల సంతోష్ ఈ నియామకం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జేఏసీకి మద్దతుగా నిలిచి, ఉద్యమకారులకు సహాయ సహకారాలు అందించినందుకు గుర్తించి ఎలిమిల్ల రఘును జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎలిమిల్ల రఘు మాట్లాడుతూ, తనకు ఈ బాధ్యత అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల హక్కుల కోసం సమర్థవంతంగా పోరాటం చేస్తానని, వారికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోనని ప్రతిజ్ఞ చేశారు.ఈ నియామకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఓడపెల్లి శ్యామ్ కృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ జినకల లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపేట మాజీ సర్పంచ్ గట్టు కుమార్, సీనియర్ ఉద్యమకారులు గట్టు శీను, పెరుమాండ్ల పున్నం, గట్టు చిన్న రాజయ్య, జిల్లెల్ల వెంకటరెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.
జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం.

ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)
ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.



కొనసాగుతున్న వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంపు

శిక్షణలో భాగంగా పదవ రోజు మేడారం, లక్నవరం, ఘనపురం కోటగుళ్లు క్షేత్ర పర్యటన





వెంకటాపూర్ రామప్ప నవంబర్ 1 (న్యూస్ పీపుల్స్)
రామప్పలో కొనసాగుతున్న వాలంటీర్ శిక్షణ శిబిరం పదవ రోజుకు చేరుకుంది శిక్షణ లో భాగంగా వాలంటీర్లు ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద గిరిజన జాతర గా పేరొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఇక్కడి సంస్కృతి సంప్రదాయాల గురించి తెలుసుకొని అబ్బురపడ్డారు. లక్నవరం సరస్సు అందాలను







వీక్షించి తమ ఫోన్లలో బంధించుకొని సెల్ఫీలు దిగారు ఘనపురం కోటగుళ్లని సందర్శించారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు ప్రొఫెసర్ పాండురంగారావు మరియు శ్రీధర్రావు లు వారికి చరిత్ర వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాకతీయ హెరిటేజ్ సభ్యులు శ్రీనివాస్, రాష్ట్ర పురావస్తు శాఖ పోర్ మెన్ బాబు, యోగ గురువు యోగి రాంబాబు, వాలంటీర్స్ పాల్గొన్నారు

రామప్పలో సండే సందడి

రామప్ప దేవాలయంను సందర్శించిన కర్నాటక సీనియర్ సిటిజన్స్









వెంకటాపూర్ రామప్ప నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)
మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ఆదివారం పర్యాటకులతో సందడిగా మారింది. కర్నాటక రాష్ట్రానికి చెందిన 30 మంది సీనియర్ సిటిజన్స్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, బద్రు, శ్రీకాంత్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

రామప్ప చెరువు సందర్శించిన కెనడా దేశస్థుడు .

వెంకటాపూర్ రామప్ప నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రామప్ప దేవాలయం చరిత్ర ను శిల్పకళా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు వారి వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలీసులు అరుణ్ కుమార్, శ్రీనివాస్ ,శ్రీకాంత్, భద్రు దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.



బాలానగర్ టీడబ్ల్యుజేఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక .

ముఖ్య సలహాదారుగా బనగిరి గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్‌గా చింత నర్సింగ్ రావు.
జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం: రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్.....

బాలానగర్ నవంబర్ 02 (పీపుల్స్ న్యూస్)
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిజెజిఎఫ్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాలానగర్ మండల నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నవంబర్ 1న నూతన కమిటీ వివరాలను ప్రకటించారు. టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి గడ్డమీది అశోక్, కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ విషయాలను వెల్లడించారు. బాలానగర్ మండల నూతన కమిటీకి ముఖ్య సలహాదారుగా 'నవతెలంగాణ' సీనియర్ పాత్రికేయులు బనగిరి గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్‌గా చింత నర్సింగ్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు మండల పరిధిలోని పలువురు సీనియర్ పాత్రికేయులు నూతన కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ... జర్నలిస్టుల హక్కుల సాధన, వారి సంక్షేమమే ధ్యేయంగా ఈ నూతన కమిటీ పనిచేస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో నూతన కార్యవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.



జీహెచ్ఎంసీ ప్రకటనల విభాగంలో వసూల్ రాజాలు! - బోర్డులకు లైసెన్సు రుసుము పేరుతో దండా



హైదరాబాద్ :జీహెచ్ఎంసీలో కొంతమంది జెట్?సోర్సింగ్ ఉద్యోగుల తీరు చర్చనీయాంశంగా మారుతోంది. 'తనిఖీ చేసేదే మేము. అధికారులు కూడా మేము చెప్పిందే వింటారు. మామూళ్లు సమర్పిస్తూ ఉంటే మీ దగ్గరికి ఎవ్వరూ రారు' అంటూ జీహెచ్ఎంసీ ప్రకటనల విభాగంలోని కొందరు జెట్ సోర్సింగ్ సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారు. వారికి లైసెన్సు ఫీజుల వసూలు, లైసెన్సులు జారీ చేసే అధికారం లేదు. జీహెచ్?ఎంసీ కార్యాలయంలో అధికారులకు సహాయంగా ఉండాల్సిన 10 మంది సిబ్బంది ఓ సహాయ ఇంజినీరు అండదండలతో జెటర్ పరిధి మొత్తానికి వసూల్రాజాలుగా మారారు. రోజుకు ఎంత వసూలు చేశామన్నదే లక్ష్యంగా వసూళ్లపర్వానికి పాల్పడుతున్నారు. అధికారులు, సిబ్బంది కలిసి కనీసం నెలకు కోటి రూపాయలు వసూలు చేస్తున్నారని సమాచారం. సికింద్రాబాద్ ప్యాట్నీ జంక్షన్?లో ఓ టెక్స్?స్టైల్ వ్యాపారానికి చెందిన షాపింగ్మాల్ యాజమాన్యం నుంచి నెల కిందట రూ.10లక్షలు వసూలు చేసిన వ్యవహారమే అందుకు నిదర్శనం.ప్రభుత్వ ఆదయానికి గండిదశాబ్దం క్రితం వరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?కు ప్రకటనల ద్వారా ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం సమకూరేది. ఇప్పుడు కేవలం రూ.30కోట్లు మాత్రమే వస్తోంది. రాజకీయ నాయకులు, అధికారులు కలిసి అనుమతి లేని అడ్వర్టైజ్?మెంట్?లను ప్రోత్సహిస్తూ సర్కారు ఆదాయానికి గండికొట్టారు. ఓ అదనపు కమిషనర్, జేసీ(జాయింట్ కమిషనర్), జోన్కు ఓ అసిస్టెంట్ ఇంజినీరు, పదుల కొద్దీ ఇన్స్పెక్టర్లు, ప్రకటనల అధికారులు, సహాయ ప్రకటనల అధికారులు, పదుల కొద్దీ సిబ్బందితో పని చేయాల్సిన డిపార్ట్?మెంట్?లో ప్రస్తుతం ఓ అసిస్టెంట్ ఇంజినీరు, 15 మంది పొరుగు సేవల సిబ్బంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు.బోర్డులకు లైసెన్సు పేరుతోప్రకటనల ఫీజు, లైసెన్సు రుసుమును వసూలు చేయాల్సిన సర్కిళ్ల ఉపకమిషనర్లు, సహాయ ఉపకమిషనర్లు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం కారణంగా పొరుగు సేవల సిబ్బంది డబ్బు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఎల్?ఈడీ నేమ్? బోర్డు(గ్లోసైన్?బోర్డు) 20 అడుగుల పొడవు, వెడల్పుతో కూడినది చదరపు మీటరకు రూ.1,850 చొప్పున రూ.68,820 వార్షిక లైసెన్సు ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. బదులుగా 5 అడుగుల పొడవు, వెడల్పు ఉన్న బోర్డుకు రూ.4,301 రుసుముతో సిబ్బంది లైసెన్సును ఇస్తున్నారు. అందుకుగాను కమీషన్గా రూ.20వేలు తీసుకుంటున్నారు. అధిక ్ల సంస్థలు గంపగుత్తగా సంవత్సరానికి రూ.లక్ష నుంచి రూ.10లక్షల లంచం చెల్లిస్తున్నాయి.

మొగుళ్ళపల్లిలో ప్లెక్సీల రగడ!

- రెండు గ్రూపులుగా చీలిపోయిన బీఆర్ఎస్ శ్రేణులు
- బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి దూరంగా ఉన్న మధుసూదనాచారి వర్గం
- ఉద్యమకారులు వర్సెస్ పార్టీ ఫిరాయింపు దారులుగా చీలిపోయిన గులాబీ శ్రేణులు

మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)
బీసీ నేత అయినందుకే ఫ్లెక్సీలో మధుసూదనాచారి ఫోటో ముద్రించకుండా అవమానించారని ఆగ్రహం మొగుళ్ళపల్లిలో త్వరలోనే మరో బీఆర్ఎస్ కార్యాలయం ఏర్పాటుకు సిద్ధమవుతున్న మధుసూదనాచారి వర్గం బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి 3 సంవత్సరాలు గడుస్తున్న క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులను, ఒత్తిళ్లను తట్టుకొని..బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బీఆర్ఎస్ క్యాడర్ అంతా నానా తంటాలు పడుతుంటే. .భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్సెస్ మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిగా గులాబీ శ్రేణులు రెండుగా చీలిపోయి..ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా గ్రూపు రాజకీయాలను చేస్తున్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అనుచరులు ఏర్పాటు



చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి సిరికొండ మధుసూదనాచారి వర్గానికి ఆహ్వానం అందకపోవడం..మరియు కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మధుసూదనా చారి ఫోటోను ముద్రించకపోవడంతో ఇరు వర్గాల మధ్య రగడ మొదలైంది. ఉద్యమకారులు వర్సెస్ పార్టీ ఫిరాయింపుదారులుగా బీఆర్ఎస్ క్యాడర్ విడిపోయి..పార్టీ కార్యక్రమాలను చేపడుతుంటే.ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పీకల్లోతుల్లో వ్యతిరేకత ఉన్న ప్రజలను బీఆర్ఎస్ పార్టీ వైపు మళ్లించి..2028లో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా విజయ దుందుభి మోగించాలని ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు ప్రణాళికలు చేస్తూ..రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే..భూపాలపల్లి నియోజకవర్గంలో వర్గ పోరుతో క్యాడర్ అంతా సతమతమవుతుంది. దీంతో కాంగ్రెస్ పై వ్యతిరేకత ఉన్న ప్రజలు బీఆర్ఎస్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వైపు ఉండాలా..? మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి వైపు ఉండాలా..? అనే కోణంలో తేల్చుకోలేకపోతున్నారు. బీసీ నేత అయినందుకే సిరికొండ మధుసూదనా చారి ఫోటోను ఫ్లెక్సీలో ముద్రించ లేదని, బీఆర్ఎస్ పార్టీలోని ఉద్యమకారులతో పాటు బీసీ సమాజమంతా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో త్వరలోనే సిరికొండ మధుసూదనాచారి అనుచరులు మొగుళ్ళపల్లి లో మరో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సిరికొండ మధుసూదనా చారి సన్నిహితుడు సలాలి సమాధానం విలేకరులకు తెలిపాడు.

మద్యం మత్తులో వాహనాలు నడిపిన 328 మంది పట్టివేత!

- హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల రెండు రోజుల ప్రత్యేక తనిఖీలు.. 280 మంది ద్విచక్ర వాహనదారులే!
- 300 దాటిన బీఏసీ స్థాయిలోనూ 7 కేసులు నమోదు

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)
మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని అక్టోబర్ 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న మొత్తం 328 మందిని పట్టుకున్నారు.పట్టుబడిన వారిలో 280 మంది ద్విచక్ర వాహనదారులు, 18 మంది త్రిచక్ర వాహనదారులు, 30 మంది నాలుగు చక్రాల వాహనాలు, ఇతర వాహనాల డ్రైవర్లు ఉన్నారు.బీఏసీ స్థాయిల వారీగా కేసులు.పోలీసులు నిర్వహించిన పరీక్షల్లో రక్తంలో మద్యం స్థాయిని (బీఏసీ) పరిశీలించి కేసులు నమోదు చేశారు. 30--50 స్థాయిలో 69 కేసులు, 51--100 స్థాయిలో 141 కేసులు, 101--150 స్థాయిలో 61 కేసులు, 151--200 స్థాయిలో 35 కేసులు, 201--250 స్థాయిలో 12 కేసులు, 251--300 స్థాయిలో 3 కేసులు నమోదయ్యాయి. 300కు పైగా బీఏసీ స్థాయి ఉన్నవారిపై 7 కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, జీరో టాలరెన్స్ విధానంతో తనిఖీలు కొనసాగిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల జాయింట్ కమిషనర్ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తాగి నడిపితే ఇక అంతే సంగతులు! - లైసెన్స్?పై ఆశలు వదిలేసుకోవాల్సిందే!



హైదరాబాద్ :ఉరుకుల పరుగుల జీవితాలు, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఇంటికో వాహనం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరీ ఈ వాహనాలు నడపాలంటే తప్పనిసరిగా డ్రైవింగ్? లైసెన్స్?, వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇతర ధ్రువపత్రాలు ఉండాల్సిందే. కానీ ఇవేవీ లేకుండానే చాలా మంది ట్రాఫిక్? నిబంధనలు పాటించకుండా నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. కొందరు ఇతరులకు ప్రమాదాలు చేస్తున్నారు. మరికొందరు మద్యం తాగి వాహనం నడుపుతున్నారు. ఇలా ట్రాఫిక్? నిబంధనలు అతిక్రమిస్తే కేసుల నమోదుతో పాటు తాత్కాలికంగా లైసెన్స్?లు రద్దు చేస్తున్న విషయం తెలిసిందే.నగరంలో 1,123 మంది లైసెన్సులు రద్దుఎన్ని జరిమానాలు, శిక్షలు వేసినా మందుబాబులు రోడ్డెక్కడం మాత్రం తగ్గడం లేదు. గత నెల 9, 10న చేపట్టిన తనిఖీల్లో నగర పరిధిలో ఏకంగా 1,029 మంది ద్విచక్ర వాహనదారులు దొరికారు. ఇలా తాత్కాలికంగా లైసెన్స్? కోల్పోతున్న వారు ప్రతి సంవత్సరం 300 మంది కంటే ఎక్కువే ఉంటున్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్?లో 1,123 మంది లైసెన్సులు రద్దు చేసినట్లు ఆర్టీవో రికార్డులు వెల్లడిస్తున్నాయి.2024లో 59,000, 2025లో 50 వేల కేసులు నమోదయ్యాయి. పోలీసుల తనిఖీల్లో రక్తంలో ఆల్కహాల్? పరిమాణం (బీఏసీ) 35 ఉంటే వెంటనే వాహనం స్వాధీనం చేసుకొని, కౌన్సెలింగ్? ఇస్తున్నారు. 200 బీఏసీపైగా ఉంటే రవాణా శాఖాధికారులు నోటీసులిచ్చి వివరణ తీసుకొని ఆరు నెలల లేదా ఏడాది పాటు లైసెన్సు రద్దు చేస్తారు. వంద మంది దొరికితే 20 మంది లైసెన్సులు రద్దు చేసే పరిస్థితి.21 – 40 ఏళ్ల వయసు వారే ఎక్కువడ్రంకెన్?డ్రైవ్?లో చిక్కినవారు ఎక్కువగా 21-40 ఏళ్ల వయసు వారే కావడం గమనార్హం. గత నెల పట్టుబడిన వారిలో ఎక్కువ మందిలో 51-100 బీఏసీ ఉండగా 150-300 బీఏసీతో పదుల సంఖ్యలో చిక్కారు. బీఏసీ 30 ఉండొచ్చు. ఇంతకంటే ఎక్కువ ఉంటే మద్యం తాగినట్లేనని నిర్ధారిస్తారు.'డ్రంకన్? డ్రైవ్?లో దొరికే వారిలో చాలామంది తమకు లైసెన్స్? లేదు అని బుకాయిస్తుంటారు. ఇలాంటి కేసుల్లోనూ ప్రత్యామ్నాయాలు సిద్ధం ఎనార్స్తం. గత నెల పట్టుబడిన వారిలో ఎక్కువ మందిలో 51-100 బీఏసీ ఉండగా 150-300 బీఏసీతో పదుల సంఖ్యలో చిక్కారు. బీఏసీ 30 ఉండొచ్చు. ఇంతకంటే ఎక్కువ ఉంసెన్స్?) నంబరు దొరికేలా సాఫ్ట్?వేర్? సిద్ధమవుతోంది." – వెంకటరమణ, జేటీసీఉల్లంఘిస్తే శిక్షలు ఇవే!బ్రీనార్స్తం. గత నెల పట్టుబడిన వారిలో ఎక్కువ మందిలో 51-100 బీఏసీ ఉండగా 150-300 బీఏసీతో పదుల సంఖ్యలో చిక్కారు. బీఏసీ 30 ఉండొచ్చు. ఇంతకంటే ఎక్కువ ఉంత్? అనలైజర్? పరీక్షలో 100 మి.లీటర్ల రక్తంలో 30 మి.లీ కంటే ఎక్కువ ఆల్కహాల్? ఉంటే నేరంగా పరిగణిస్తారు. ఇలా మొదటిసారి పట్టుబడితే రూ.10 వేల వరకు జరిమానా లేదా 6 నెలల వరకు జైలు శిక్ష లేక రెండూ విధించే అవకాశం ఉంది. మూడేళ్లలోపు మళ్లీ దొరికితే రూ.15 వేల జరిమానా, రెండేళ్లు జైలు శిక్ష విధిస్తారు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్? లైసెన్స్?ను తాత్కాలికంగా, శాశ్వతంగా రద్దు చేసే అధికారం పోలీసులకు, కోర్టుకు ఉంటుంది.

తెలంగాణలో సైబర్ భద్రతపై భారీ అవగాహన ఉద్యమం

- అక్టోబర్లో 4,248 అవగాహన కార్యక్రమాలు.. 2.78 లక్షల మందికి చేరిన సైబర్ భద్రతా సందేశం
- తొమ్మిది నెలల్లో సైబర్ నేరాల ఆర్థిక నష్టం రూ.222.70 కోట్లు తగ్గుదల

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)
సైబర్ నేరగాళ్ల మోసాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన నెల రోజుల సైబర్ భద్రత అవగాహన మాసోత్సవం విజయవంతంగా ముగిసింది. అక్టోబర్ 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు యూనిట్ల పరిధిలో నిర్వహించిన రాత్రి ఫ్లాష్ వాక్స్తో ఈ కార్యక్రమాలకు ముగింపు పలికారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో నిరంతర అప్రమత్తత, తక్షణ ఫిర్యాదు, సమిష్టి బాధ్యత ఎంత అవసరమో ఈ కార్యక్రమాల ద్వారా పోలీసులు చాటిచెప్పారు.అక్టోబర్ 1న హైదరాబాద్లోని నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన భారీ ఫ్లాష్ వాక్తో ఈ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. డీజీపీ సి.వి. ఆనంద్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు వివిధ పోలీసు విభాగాలు, కమిషనరేట్లు, జిల్లా పోలీసు యూనిట్లు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి.బతుకమ్మ వేడుకలు, నవరాత్రి ఉత్సవాలు, దాండియా కార్యక్రమాలు, కమ్యూనిటీ సమావేశాలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల్లో తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై ప్రజలకు వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా 24,886 కార్యక్రమాలు.
2026 అక్టోబర్ నాటికి తెలంగాణవ్యాప్తంగా మొత్తం 24,886 సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 15,48,905 మంది పౌరులకు అవగాహన కల్పించారు. ఇందులో అక్టోబర్ నెలలోనే 4,248 కార్యక్రమాలు నిర్వహించి 2,78,428 మందిని భాగస్వాములను చేశారు. మారుతున్న సైబర్ నేరాల పద్ధతులకు అనుగుణంగా బాధిత వర్గాలను లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టారు.

సైబర్ నేరాల ఆర్థిక నష్టంలో తగ్గుదల.
2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు నమోదైన సైబర్ నేరాల కారణంగా జరిగిన మొత్తం ఆర్థిక నష్టం రూ.1,104.42 కోట్లు కాగా, 2026లో అదే తొమ్మిది నెలల కాలానికి రూ.881.72 కోట్లకు తగ్గింది. గత ఏడాదితో పోలిస్తే రూ.222.70 కోట్లు, అంటే 20.2 శాతం మేర ఆర్థిక నష్టం తగ్గినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.మరోవైపు మోసగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిన సొమ్మును లియన్లో ఉంచిన మొత్తం గణనీయంగా పెరిగింది. 2025లో రూ.183.11 కోట్లు ఉండగా, 2026లో రూ.260.30 కోట్లకు చేరింది. అంటే రూ.77.19 కోట్లు, 42.2 శాతం పెరుగుదల నమోదైంది. సత్వర ఫిర్యాదులు, పోలీసు విభాగాల సమన్వయంతో చేపట్టిన చర్యలు ఈ ఫలితాలకు దోహదపడినట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రజలకు ఎ+జూదీ కీలక సూచనలు.
డిజిటల్ లావాదేవీలు నిర్వహించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచించింది. ఓటీపీలు, పిన్లు, పాస్వర్డ్లను ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద పెట్టుబడి అవకాశాలు, అధిక లాభాల ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.సైబర్ ఆర్థిక మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930కు ఫోన్ చేయాలని, ఎఇఇ.ఎఎవతీ-ఎతీఅఎవ.స్రశీఙ.అఅ వెబ్సైట్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించింది.సైబర్ నేరాల నివారణ అనేది ఒక్క నెలకో, ఒక్క కార్యక్రమానికో పరిమితం కాదని, ఏడాది పొడవునా ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ఎ+జూదీ నిరంతర కార్యక్రమాలు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఆగండి.. ఆలోచించండి.. ధృవీకరించండి.. అనే సందేశంతో ప్రతి పౌరుడు సైబర్ భద్రతలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

విశ్రాంత ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యానికి పోలీసు ఉన్నతాధికారుల ఘన నివాళి

- శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న పార్థివ దేహం.. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన సీనియర్ అధికారులు









హైదరాబాద్,క్రైమ్ బ్యూరో నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)
విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎన్. బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల పోలీసు ఉన్నతాధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఆదివారం రాత్రి శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన పార్థివ దేహానికి పలువురు ప్రస్తుత, విశ్రాంత ఐపీఎస్ అధికారులు పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర భద్రతా సలహాదారు, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ఎన్ఎస్జీ మాజీ డీజీ సుదీప్ లఖ్టాకియా, డీజీపీ లా అండ్ ఆర్డర్ మహేశ్ భగవత్, డీజీపీ ఆపరేషన్స్ అనిల్ కుమార్, డీజీపీ సీఐడీ, ఏసీబీ చారు సిన్హా, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐజీ కాంతి రాణా టాటా, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి, మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి, శంషాబాద్ డీసీపీ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పనిచేసిన పలువురు సీనియర్ అధికారులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పోలీసు శాఖలో నిబద్ధతతో సేవలందించడమే కాకుండా రవాణా రంగంలోనూ ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్మరణీయమని కొనియాడారు.పోలీసు వ్యవస్థకు, సమాజానికి విశేష సేవలందించిన అంకితభావం కలిగిన అధికారిని కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ప్రగతి నగర్ ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణకు జేఏసీ సమరశంఖం!

- 3 వేల గజాలకుపైగా ఆటస్థలంపై కన్ను పడిందా?
- ఈ నెల 7న విద్యార్థులు, తల్లిదండ్రులతో భారీ ర్యాలీకి పిలుపు

కుత్బుల్లాపూర్: నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)

ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణే లక్ష్యంగా ప్రగతి నగర్‌లో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పోరాటానికి సిద్ధమవుతోంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విలువైన స్థలాన్ని భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా కాపాడుకునేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా ఈ నెల 7వ తేదీ శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించింది.ప్రగతి నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో కొనసాగుతోంది. ఈ పాఠశాలలో దాదాపు 700 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలకు అనుబంధంగా ఉన్న 3,000 గజాలకు పైగా విస్తీర్ణంలోని ఆటస్థలం విద్యార్థుల క్రీడా, శారీరక అభివృద్ధికి ఎంతో కీలకంగా ఉంది. ఈ ఆటస్థలాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించిన జేఏసీ నాయకులు పోరాట కార్యాచరణపై సన్నాహక సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వ రికార్డులతో అధికారులకు వినతి.

పాఠశాల స్థలంపై భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలు, బెదిరింపులు, అనధికార జోక్యాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.





ఇందుకోసం సంబంధిత ప్రభుత్వ రికార్డులను సేకరించి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితర ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నారు. పాఠశాల స్థలాన్ని ప్రభుత్వ ఆస్తిగా అధికారికంగా గుర్తించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరనున్నారు.

విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉద్యమం.

ప్రభుత్వ పాఠశాలలకు చెందిన స్థలాలు, ఆటస్థలాలు భావితరాల విద్యార్థుల హక్కులని, వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని జేఏసీ నాయకులు అభిప్రాయపడ్డారు. పాఠశాల స్థల పరిరక్షణ ఉద్యమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 7న నిర్వహించనున్న భారీ ర్యాలీ ద్వారా ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణ ఆవశ్యకతను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సమావేశంలో ఆకుల సతీష్, మాజీ కార్పొరేటర్ వెంకటరామయ్య, మేడే శ్రీనివాస్, రామచందర్ నాయక్, ఏ.వి. రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాల వెంకటేశ్వరరావు, సైదా రెడ్డి, లక్ష్మీనరసింహ, శ్రీకృష్ణ మల్లికార్జునరెడ్డి, సంతోష్, ఎల్ల స్వామి, శివ నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, వేణుబాబు, శ్రీకాంత్, యశోవర్ధన్, రామ్మోహన్ నాయక్, రాంబాబు, మాధవరావు, మాధవులు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు కేరాఫ్‌గా కుషాయిగూడ డివిజన్ - రోడ్లు, డ్రైనేజీ, చెత్త సమస్యలతో ప్రజల ఇబ్బందులు



హైదరాబాద్ అభివృద్ధిపై మాటలు కోటలు దాటుతున్నా క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. ఎక్కడ చూసినా గుంతల రోడ్లు మధ్యలోనే ఆగిన పనులతో అనేక సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయి. తమగోడు పట్టించుకోవాలంటూ రోడ్డెక్కి నిరసన తెలిపినా అధికారుల్లో చలనం లేదని ప్రజలు మొత్తుకుంటున్నారు. చెత్త, మట్టి కుప్పలతో నిత్యనరకప్రాయంగా మారిన కుషాయిగూడ డివిజన్‌పై ప్రత్యేక కథనం.

పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలు అడుగడుగునా ట్రాఫిక్ కష్టాలతో కూషాయిగూడ డివిజన్ ప్రజలు సతమతమవుతున్నారు. వాసవీ శివనగర్, సోనియాగాంధీ నగర్, శ్రీ సాయి నగర్, నాగార్జున నగర్, చక్రిపురం, చర్లపల్లి ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. డీ-మార్ట్ వైపు వెళ్లే దారిలో పోచమ్మ ఆలయం వద్ద చేపట్టిన బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కొన్ని నెలలుగా ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నట్టు చెబుతున్నారు. ఈ మార్గంలో ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని చెబుతున్నారు. పరిష్కారం కోసం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపినా అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."సాయినగర్? నుంచి శివసాయినగర్ వరకు ఐదున్నర కోట్లతో ఏడాదిన్నర క్రితం బాక్స్? డ్రైన్? నిర్మించ తలపెట్టారు. అది అప్పటి నుంచి సాగుతూనే ఉంది. అసంపూర్తి నిర్మాణంతో రోజూ వరదనీళ్లతో మా కాలనీలు ముంపునకు గురవుతున్నాయి. ఈ మధ్య అన్నీకాలనీల వాసులు కలిపి నిరసన తెలిపినప్పటికీ అధికారుల్లో స్పందన లేదు. డ్రైనేజీ నిర్మించి, మాకు మురుగునీటి సమస్య లేకుండా చూడాలని కోరుతున్నాం. మా కుషాయిగూడ డివిజన్?లో కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఉంది"- కుషాయిగూడ వాసులుసమస్యలను పట్టించుకునే నాథుడే కరవుబాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతుంటే రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలతో నిత్యం నరకం చూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయని ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రోడ్లను బాగు చేసి పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద చర్లపల్లి, చిన్న చర్లపల్లి ప్రాంతాల్లో నీటి సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతున్నారు. ఓట్ల కోసమే తమ వద్దకు ఇచ్చే నాయకులు తమ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బీజేపీ పాదయాత్రతో హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు!

- నవంబర్ 2న మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 7 గంటల వరకు పలు మార్గాల్లో మళ్లింపులు
- నాంపల్లి, ఎంజే మార్కెట్, బషీర్‌బాగ్, లిబర్టీ వైపు వెళ్లే వాహనదారులు అప్రమత్తం
- రైల్వే స్టేషన్లు, విమానాశ్రయానికి వెళ్లేవారు ముందుగానే బయలుదేరాలి: ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)

బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్ర నేపథ్యంలో నవంబర్ 2న హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు, వాహనాల మళ్లింపులు అమలు చేయనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 7 గంటల వరకు బీజేఆర్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు పాదయాత్ర జరగనున్న నేపథ్యంలో అవసరాన్ని బట్టి పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌ను నియంత్రించడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించనున్నారు.

ముఖ్య కూడళ్లలో ఆంక్షలు..

ఏఆర్ పెట్రోల్ పంప్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే వాహనాలను నాంపల్లి రైల్వే స్టేషన్, రవీంద్రభారతి వైపు మళ్లిస్తారు. జాంబాగ్, అఫ్జల్‌గంజ్ నుంచి జీపీఓ వైపు వచ్చే వాహనాలను ఎంజే మార్కెట్ వద్ద తాజ్ ఐలాండ్ వైపు పంపిస్తారు. లిబర్టీ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే వాహనాలను హిమాయత్‌నగర్, పాత అంబేద్కర్ విగ్రహం వైపు మళ్లించనున్నారు.బషీర్‌బాగ్ జంక్షన్, కింగ్‌కోఠి, బోగ్గులకుంట, చాపెల్ రోడ్, ఎంజే మార్కెట్ పరిసరాల్లోనూ ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. ఎంజే మార్కెట్ నుంచి జీపీఓ, నాంపల్లి స్టేషన్ రోడ్ వైపు వాహనాలకు అనుమతి ఉండదు. జీపీఓ నుంచి ఎంజే మార్కెట్ వైపు కూడా రాకపోకలను నిలిపివేయనున్నారు.

ఈ కూడళ్లను తప్పించుకోండి..లిబర్టీ, రవీంద్రభారతి, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ జంక్షన్, ఏఆర్ పెట్రోల్ పంప్, బషీర్‌బాగ్, బీజేఆర్ విగ్రహం, ఎస్‌బీఐ గన్‌ఫౌండ్రి, జీపీఓ, నాంపల్లి టీ జంక్షన్, తాజ్ ఐలాండ్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్, జాంబాగ్ ప్రాంతాలను మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 7 గంటల వరకు వీలైనంత వరకు నివారించాలని పోలీసులు సూచించారు.



ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు..

రవీంద్రభారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ పెట్రోల్ పంప్ వద్ద నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్లిస్తారు. ఎంజే మార్కెట్ నుంచి జీపీఓ వైపు వెళ్లే బస్సులను తాజ్ ఐలాండ్ వైపు పంపిస్తారు. జిల్లా కేంద్రాల నుంచి రాణిగంజ్, అప్పర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే బస్సులను సీటీఓ జంక్షన్ వద్ద రసూల్‌పురా, బేగంపేట వైపు మళ్లించనున్నారు.

ప్రయాణికులకు కీలక సూచన..

నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లు, విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ముందుగానే బయలుదేరి తమ ప్రయాణాలను ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని పోలీసులు సూచించారు. పిల్లలను పాఠశాలల నుంచి తీసుకెళ్లే తల్లిదండ్రులు కూడా ప్రయాణ సమయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

అత్యవసర సేవలు, ప్రాణాపాయ పరిస్థితుల్లో వాహనాల సహాయం కోసం 9010203626 నంబర్‌ను సంప్రదించాలని, ప్రయాణంలో ఇబ్బందులు ఎదురైతే హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

చోరీ చేసిన బంగారాన్ని పూడ్చిపెట్టిన గజదొంగ - చివరికి పోలీసులకు ఎలా చిక్కాడంటే?

హైదరాబాద్ సులభంగా డబ్బు సంపాదించి విలాసవంత మైన జీవితం గడపడం కోసం చోరీల బాట పట్టిన ఒక ఘరానా దొంగ, ఇళ్ల తాళాలు పగులగొడుతూ పోలీసులకు చిక్కి జైలుకెళ్లినా ప్రవర్తన మార్చుకోలేదు. జైలు నుంచి విడుదలైన కొద్దిరోజులకే మళ్లీ అదే దందాను మొదలుపెట్టాడు. ఈసారి పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు అతడు వేసిన ప్లాన్ చూసి అధికారులే నివ్వెరపోయారు. దొంగిలించిన బంగారాన్ని ఇంట్లో ఉంచితే పోలీసులకు దొరికిపోతాననే భయంతో ఏకంగా మట్టిలో గుంత తీసి పూడ్చిపెట్టాడు. ఎన్నిసార్లు జైలుకెళ్లినా ఇతని ప్రవర్తనలో మార్పు రాలేదు. జైలు నుంచి విడుదలైన కొద్ది రోజులకే మళ్లీ అదే దందాను మొదలుపెట్టిన ఆ పాత నేరస్థుడిని మల్కాజిగిరి పోలీసులు చాకచక్యంగా పట్టుకుని మరోసారి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి రూ. 25 లక్షల విలువైన 375 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు ద్విచక్ర వాహనాలు, ఓ స్మార్ట్‌వాచ్‌ను స్వాధీనం చేసుకున్నారు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రతిరామ్ తండాకు చెందిన గుగులోతు నవీన్?గా పోలీసులు గుర్తించారు. సాధారణంగా గిరిజన కుటుంబాల్లో పుట్టిన ప్రతి ఒక్కరూ కష్టపడి పైకి రావాలని అనుకుంటారు. కానీ ఇతడు మాత్రం కష్టపడి సంపాదించే కన్నా సులభంగా డబ్బు సంపాదించి ఖరీదైన బట్టలు వేసుకోవడం, విలాసవంతమైన జీవితాన్ని గడపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.పదో తరగతి పూర్తి చేసి, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు నేర్చుకున్నాడు. ఉద్యోగం చేసి కష్టపడి సంపాదించే క్రమంలో తన కోరికలు, కలలు నెరవేరకపోవడంతో పక్కదారి ఎంచుకున్నాడు. జల్సాలకు అలవాటుపడి రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లు, అపార్ట్‌మెంట్లను లక్ష్యంగా చేస్తూ ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది.371 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీనిందతుడు నవీన్?పై రాష్ట్ర వ్యాప్తంగా 18కి పైగా చోరీ కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వివిధ కేసుల్లో జైలుకు వెళ్లిన నవీన్, గత నెల 7న జనగామ జైలు నుంచి విడుదలయ్యాడు. బయటకు వచ్చిన తర్వాత అయినా బుద్ధి మార్చుకుంటాడనుకుంటే, మళ్లీ తన విలాసవంతమైన అలవాట్లను నెరవేర్చుకోవడానికి పాత చోరీల దందాకే తెరలేపాడు.ఇటీవల కుషాయిగూడ పరిధిలోని రుక్మిణిపురి కాలనీ కృష్ణవేణి హైట్స్ అపార్ట్‌మెంట్‌లో బాసర వెళ్లిన ఓ కుటుంబం ఇంట్లోకి చొరబడి ఏకంగా 371 గ్రాముల బంగారు ఆభరణాలను దోచుకెళ్లాడు. అయితే చోరీ చేసిన బంగారం తన వద్ద ఉంటే పోలీసుల తనిఖీల్లో దొరికిపోతానని భావించిన నిందితుడు ఓ కిలాడీ ప్లాన్ వేశాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఓ రహస్య ప్రాంతానికి వెళ్లి, మట్టిలో గుంత తీసి ఆ బంగారాన్ని అందులో పూడ్చిపెట్టాడు.



ఆభరణాలను స్వాధీనం చేసుకున్న పోలీసులుపోలీసులు అరెస్ట్ చేయకపోతే, కొద్ది రోజుల తర్వాత తనకంటూ తెలిసిన నమ్మకమైన వ్యక్తుల ద్వారా ఆ బంగారాన్ని మార్కెట్‌లో విక్రయించాలని పథకాన్ని రచించినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అలా విక్రయించగా వచ్చిన డబ్బుతో మళ్లీ విలాసవంతమైన జీవితాన్ని గడపాలని ఆశపడ్డాడు. కానీ వరుస చోరీలపై తీవ్రంగా దృష్టి సారించిన పోలీసులు, పక్కా సమాచారంతో నిందితుడిని వాహన తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అతన్ని విచారించగా అసలు విషయం బయటపడింది.తాను మట్టిలో దాచిపెట్టిన బంగారం గుట్టును నిందితుడే స్వయంగా బయటపెట్టాడు. దీంతో పోలీసులు ఆ స్థలానికి వెళ్లి మట్టిలో పూడ్చిపెట్టిన సుమారు రూ. 25 లక్షల విలువైన 371 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు."మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరుస చోరీలపై నిఘా ఉంచాం. గత 31న చక్రపరిపురం ఎక్స్ రోడ్స్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న నవీన్‌ను అదుపులోకి తీసుకున్నాం. అనంతరం నవీన్?ను విచారించడంతో అసలు నిజాలు బయటపడ్డాయి. అతని వద్ద నుంచి రూ. 25 లక్షల విలువైన 375 గ్రాముల బంగారు నగలు, రెండు హీరో గ్లామర్ బైక్‌లు, ఒక స్మార్ట్‌వాచ్‌ను స్వాధీనం చేసుకున్నాం" - సుమతి, మల్కాజిగిరి సీపీపోలీసుల సూచనలుసుదీర్ఘ ప్రయాణాలు చేసే సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముందస్తు సమాచారం అందించాలని, అలాగే ఇళ్ల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇళ్లలో పని చేసే సిబ్బంది, అద్దెదారుల వివరాలను 'మీ రక్షణ' యాప్‌లో నమోదు చేయాలని పోలీసులు సూచించారు. బైక్‌లకు ఆంటీ-థెఫ్ట్ లాకింగ్, జీపీఎస్? ట్రాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు కోరారు.

ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

- బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో మంత్రిని కలిసిన ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు

కుత్బుల్లాపూర్ : నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు శనివారం రాత్రి మంత్రి నివాసానికి చేరుకుని పుష్పగుచ్ఛాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉండే మంత్రి వాకిటి శ్రీహరి తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు తీసుకొచ్చిన పూలదండలు, ఫ్లవర్ బొకేలను సున్నితంగా తిరస్కరించారు. అయితే అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరాడంబరంగా వ్యవహరిస్తూ అభిమానులతో మమేకమైన తీరు అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు ముదిరాజ్ వినాయకుడి విగ్రహాన్ని మంత్రికి బహూకరించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, బీసీ జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ బలరామ్ ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, శివయ్య ముదిరాజ్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్‌తో పాటు ఏపీఎం యూత్ బాచుపల్లి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు అందజేశారు.మంత్రి నివాసం వద్ద నాయకులు, కార్యకర్తల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. నిరాడంబరత, ఆప్యాయతతో అందరినీ పలకరించిన మంత్రి వాకిటి శ్రీహరి తీరు జన్మదిన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు



హైదరాబాద్ తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్?ఐఆర్? ప్రక్రియలో భాగంగా నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్? ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూమరేషన్? పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పుడు ధ్రువీకరణ ఎందుకివ్వాలి?ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్? ఫారంపై సంతకం పెట్టాలిఎన్యూమరేషన్? పత్రాలు తిరిగివ్వకపోవడం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ధ్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్?ఐఆర్?కు ?ముందు హైదరాబాద్? మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో మిల్లెట్ కేఫ్?ల ఏర్పాట్లు - త్వరలో అందుబాటులోకి



రాష్ట్ర ప్రభుత్వం జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు అలాగే పరిగెలు వంటి చిరుధాన్యాల సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా మహిళ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మిల్లెట్? కేఫ్?లను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే మొదటి ఐదు కేఫ్?లకు అనుమతినిచ్చింది. దీంట్లో హైదరాబాద్? ప్రాంతంలో మూడు, మహబూబ్?నగర్?, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు కానున్నాయి. ముందు ముందు ఇతర జిల్లాల్లో కూడా దశలవారీగా మరిన్ని కేఫ్?లను ఏర్పాటు చేస్తారు.మద్దతు ధర లేక తగ్గిన సాగుప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఎకరాల్లో చిరుధాన్యాల సాగు జరుగుతోంది. అయితే ఇందులో 10 వేల ఎకరాల్లో మహిళా రైతులు సాగు చేస్తున్నారు. ఈ పంటలకు కనీస మద్దతు ధర కరవైంది. అలాగే మార్కెటింగ్? వంటి సమస్యల కారణంగా రైతులు ఈ పంటలను సాగు చేసేందుకు వెనకాడుతున్నారు. అయితే ఎల్?నినో దృష్ట్యా రైతులంతా ప్రత్యామ్నాయ పంటలుగా చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మహిళా రైతులకు మద్దతునిచ్చేందుకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు జీవనోపాధి అవకాశాలను కల్పించేందుకు 'సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ' (సెర్ప్?)లకు 'మిల్లెట్ కేఫ్'ల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఒక్కో కేఫ్‌కు రూ. 2.2 కోట్ల పెట్టుబడిప్రతి కేఫ్ నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన కోసం సెర్ప్? రూ. 2.2 కోట్లను పెట్టుబడిగా పెడుతోంది. ఈ కేఫ్‌ల నిర్వహణపై శిక్షణ ఇచ్చేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, ఆంధ్రప్రదేశ్ ఉత్పదకమండలితో సెర్ప్ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ కార్యక్రమం కింద ఐదు కేఫ్‌లను నిర్వహించేందుకు, ఐఐఎంఆర్? ద్వారా స్వయం సహాయక సంఘాలకు చెందిన 40 మంది మహిళలకు శిక్షణ అందించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ఈ కేఫ్‌లను ప్రారంభించేందుకు సెర్ప్? ఏర్పాట్లు చేస్తోంది. ఈ కేఫ్‌లలో చిరుధాన్యాలతో తయారు చేసిన కేకులు, బిస్కట్లు, రొట్టెలు, మురుకులు, పులిహోర, రాగి సంకటి, రాగి జావ, చిరుధాన్యాల ఉప్మా, చిరుధాన్యాల కిచిడీ వంటి పదార్థాలు లభిస్తాయి. అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలపై దృష్టిమంత్రి సీతక్క ఆదేశాల మేరకు చిరుధాన్యాలకు అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ఈ కేఫ్‌లను మొదటి దశలో ప్రారంభించాలని సెర్ప్? నిర్ణయించింది. ఇందులో భాగంగా రాజధానిలో బీఆర్?కే భవన్, మాదాపూర్‌లోని ఇందిరా మహిళా శక్తి బజార్, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు మహిళా రైతులు చిరుధాన్యాలను ఎక్కువగా సాగుచేసే మహబూబ్‌నగర్,

ప్రభుత్వ భూమిపై బుర్గరాజు దూకుడు

- గదుల నిర్మాణాల కోసం నిబంధనలన్నీ గాలికొదిలేశారా?
- సర్వే నంబర్ 342లో వందలాది గదుల నిర్మాణాలపై ఆరోపణలు
- ఫిర్యాదులు.. కథనాలు.. అయినా అధికారుల నుంచి చర్యలేవీ?
- ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు సాగుతుంటే రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నట్లు?









కుత్బుల్లాపూర్ : నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)

ప్రభుత్వ భూమి అని తెలిసినా నిర్మాణాలు ఆగడం లేదా? అనుమతులు ఉన్నాయా లేదా అన్నది తేలకముందే గదుల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. గాజులరామారం పరిధిలోని కైసర్‌నగర్ సర్వే నంబర్ 342లో వందలాది గదులు నిర్మించారన్న ఆరోపణలు వెలుగులోకి వస్తున్నా సంబంధిత అధికార యంత్రాంగం స్పందన ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.స్థానికంగా బుర్గరాజు పేరు ఈ నిర్మాణాల వ్యవహారంలో ప్రస్తావనకు వస్తోంది. గదుల నిర్మాణాల కోసం ఎలాంటి అనుమతులు తీసుకున్నారు? భూమికి సంబంధించిన హక్కులు ఏమిటి? రెవెన్యూ రికార్డుల్లో ఆ స్థలం స్వరూపం ఏమిటి? ప్రభుత్వ భూమి అయితే నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయి? అనే ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన అధికారిక సమాధానం రావాల్సి ఉంది.

నిబంధనలు ఎవరి కోసం?

సామాన్యుడు చిన్న నిర్మాణం చేపట్టాలన్నా అనుమతుల పేరుతో కార్యాలయాల చుట్టూ తిప్పే అధికారులు, వందలాది గదుల నిర్మాణాల ఆరోపణలపై ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? లేక నిబంధనలకు విరుద్ధంగా పనులు సాగుతున్నాయా? అన్నది క్షేత్రస్థాయి పరిశీలనతో తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

వరుస కథనాల తర్వాత కూడా చర్యలు ఎక్కడ?

ఈ వ్యవహారంపై గతంలోనూ వార్తా కథనాలు ప్రచురితమైనప్పటికీ అధికారుల నుంచి బహిరంగ వివరణ కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు అందాయా? అందితే వాటిపై ఏం చర్యలు తీసుకున్నారు? గతంలో కేసులు నమోదయ్యాయన్న ప్రచారంలో వాస్తవమెంత? కేసులుంటే వాటి ప్రస్తుత స్థితి ఏమిటి? అనే వివరాలను సంబంధిత శాఖలు వెల్లడించాలి.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి!

జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సర్వే నంబర్ 342లో రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించాలి. భూమి హక్కులు, నిర్మాణాల అనుమతులు, గదుల సంఖ్య, అద్దెకు ఇస్తున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి. ప్రభుత్వ భూమి ఆక్రమణ నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. నిర్మాణాలకు అనుమతులు ఉంటే వాటి వివరాలను ప్రజలకు వెల్లడించాలి.

ప్రాణాలు కాపాడిన చేతులకు.. భద్రత కరువు

- కోవిడ్‌లో సేవలందించిన వారే.. నేడు కుటుంబాల కోసం రోడ్డెక్కారు
- కార్లు శుభ్రం చేస్తూ ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వినూత్న నిరసన
- 20వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె.. 78 కేడర్ల క్రమబద్ధీకరణే ప్రధాన డిమాండ్



నాగర్‌కర్నూల్, నవంబరు 1: కరోనా మహమ్మారి విజృంభించిన వేళ.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులకు నేడు ఉద్యోగ భద్రత కరువైంది. నాడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండి పనిచేసిన వారే.. నేడు తమ కుటుంబాల భవిష్యత్తు కోసం రోడ్డెక్కారు. తమ నిరసనను వినూత్న రీతిలో వ్యక్తం చేస్తూ ఆదివారం కార్లను శుభ్రం చేశారు. ఎన్‌హెచ్ఎం జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరుకుంది.కోవిడ్ సేవలకు గుర్తింపు ఏదీ?కరోనా సమయంలో కుటుంబాలకు దూరంగా ఉంటూ, ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలందించామని ఎన్‌హెచ్ఎం జేఏసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలకంగా పనిచేసిన తమకు నేటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం విచారకరమన్నారు. తమ పిల్లల చదువులు, కుటుంబ అవసరాల కోసం రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.78 కేడర్ల క్రమబద్ధీకరణే లక్ష్యంఎన్‌హెచ్ఎం పరిధిలో పనిచేస్తున్న 78 కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించడమే తమ ప్రధాన డిమాండ్ అని నాయకులు స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి ప్రజారోగ్య వ్యవస్థకు సేవలందిస్తున్న ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.జాలి వద్దు.. న్యాయం చేయాలిముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తమ సమస్యలపై తక్షణమే స్పందించి చర్చలకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. అదనపు ప్రయోజనాలు కోరడం లేదని.. తమ సేవలకు గుర్తింపు, ఉద్యోగాలకు భద్రత, కుటుంబాల భవిష్యత్తుకు భరోసా మాత్రమే ఆశిస్తున్నామని పేర్కొన్నారు. 20 రోజులుగా శాంతియుతంగా నిరసనలు కొనసాగిస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.మా కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలికోవిడ్ సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడిన తమ సేవలను గుర్తించి 78 కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డాక్టర్ బాలకృష్ణ, దామగట్ల కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, హైమవతి, శ్రీనివాసులు, డాక్టర్ సంధ్య, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దారువుతో చేసిన సూర్య దేవాలయం- ఒక్కసారి దర్శిస్తే సమస్త రోగాలు మటుమాయం!

ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అయిన సూర్య భగవానునికి దేశవ్యాప్తంగా అనేక చోట్ల ఆలయాలున్నాయి. ప్రధానంగా ఒక్క కాశీ పట్టణంలోనే ద్వాదశ ఆదిత్యుల ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్?లోని అరసవిల్లిలో, ఒడిషాలోని కోణార్క్?లో సూర్య దేవాలయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవి. ఇదే ఒడిశాలో రెండో కోణార్కగా విరాజిల్లుతున్న మరో సూర్య దేవాలయం గురించిన విశేషాలు తెలుసుకుందాం.



దారు సూర్య దేవాలయం

ప్రత్యక్ష భగవానుడైన సూర్య భగవానుని లేలేత కిరణాలు ప్రసరించే ఆలయాల్లో అరసవిల్లి, కోణార్క ప్రసిద్ధి చెందినవి. ఇదే కోవలోకి చెందినదే మరో ఆలయం ఒడిశాలోనే వెలసి ఉంది. 'దారు సూర్య దేవాలయం' అంటే చెక్కతో తయారైన సూర్య దేవాలయంగా ప్రసిద్ధి చెందిన ఆ ఆలయ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

దారు సూర్య దేవాలయం ఎక్కడుంది?

ఒడిశాలో ప్రసిద్ధ సూర్య దేవాలయం ఉన్న కోణార్క్ నుంచి సుమారు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న గంజాంలోని గుడుంబా పట్టణంలో దారు సూర్య దేవాలయం వెలసి ఉంది. కోణార్క్ దేవాలయ నిర్మాణ శైలికి కాస్త భిన్నంగా దర్శనమిచ్చే ఈ ఆలయ పైకప్పు పూర్తిగా చెక్కతో నిర్మించడం విశేషం.

ఆలయ చారిత్రక నేపథ్యం

పూర్వం రుషులచే నిర్మించిన ఈ ఆలయాన్ని క్రీ.శ. 1790 ప్రాంతంలో ఘుమ్సర్ రాజ్యానికి చెందిన రాజు శ్రీకర భంజదేవ పునర్నిర్మిం చారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది.

దారు కోణార్క్ అని ఎందుకు అంటారు?

ప్రాచీన కోణార్క్ ఆలయం పూర్తిగా రాతితో నిర్మితమైతే, బుగూడలోని ఈ ఆలయం దాని విశిష్టమైన చెక్క శిల్పకళకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. కాబట్టి ఈ ఆలయాన్ని దారు కోణార్క్ అంటారు.

ఆకట్టుకునే నిర్మాణ శైలి!

ఈ ఆలయం మొత్తాన్ని 46 స్తంభాలతో నిర్మించడం విశేషం. పూర్తిగా చెక్కతో తయారైన ఆలయ పైకప్పుపై చెక్కిన అత్యంత సూక్ష్మమైన, అందమైన చిత్రకళా శిల్పాలు, నగిషీలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తాయి.

సూర్యాస్తమయ కిరణాలు ప్రసరించే ఏకైక దేవాలయం

సాధారణంగా సూర్య దేవాలయాలు ఉదయించే సూర్యుడిని ఆహ్వానిస్తూ తూర్పు ముఖంగా వెలసి ఉండడం చూస్తుంటాం కానీ దారు కోణార్క్ సూర్య దేవాలయం మాత్రం పడమర ముఖంగా ఉంటుంది. అందువల్ల, సాయంత్రం వేళ అస్తమించే సూర్యుని తొలి కిరణాలు నేరుగా గర్భగుడిలోని స్వామి వారి పాదాలపై పడతాయి.త్రిమూర్తుల స్వరూపం బిరంచి నారాయణ స్వామిఈ క్షేత్రంలో గర్భాలయంలో కొలువైన సూర్యభగవానుడు బిరంచి నారాయణ స్వామిగా పూజలందుకోవడం విశేషం. ఈ విగ్రహం మాల్తీగద కోట శిథిలాల నుంచి లభ్యమైనట్లుగా ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ విగ్రహం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశలతో వెలసిన సూర్యుని స్వరూపం కావడం విశేషం.

రథం ఆకృతిలో నిర్మాణం

దారు కోణార్క్ ఆలయం కూడా కోణార్క్ సూర్య దేవాలయం మాదిరిగానే సూర్యభగవానుని రథం ఆకారంలో నిర్మించి ఉండడం విశేషం. ఈ రథానికి ఏడు గుర్రాలు, ఎడమ వైపున ఒక చక్రం ఉండగా, సూర్యుని రథసారథి అయిన రథాన్ని నడుపుతున్నట్లుగా చెక్కి ఉంది.

ఆకట్టుకునే కుడ్యచిత్రాలు

ఆలయ గోడలపై రామాయణం, మహాభారతం, కృష్ణ లీలలు, విష్ణుమూర్తి దశావతారాలకు సంబంధించిన అద్భుతమైన సాంప్రదాయ ఒడిశా శైలి వర్ణచిత్రాలు చిత్రించి ఉన్నాయి.

ప్రధాన పండుగలు

దారు కోణార్క్ సూర్య దేవాలయంలో ప్రతిరోజూ నిత్యపూజలు ఒడిశా సాంప్రదాయ రీతిలో జరుగుతాయి. ప్రతి ఆదివారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయి. మకర సంక్రాంతితో పాటు ప్రతి మాసంలో వచ్చే రాశి ఆధారిత సంక్రాతి రోజుల్లో కూడా ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక మాఘ మాసంలో, ఫ్య మాసంలో వచ్చే సాంబ దశమి పండుగలను ఇక్కడ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

దారు కోణార్క్ సూర్య దేవాలయంలో వెలసిన శ్రీ బిరంచి నారాయణ స్వామిని దర్శించి పూజించడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తొలగుతాయని, ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

దారు కోణార్క్ సూర్య దేవాలయం గంజాం జిల్లాలోని ప్రముఖ నగరమైన బెర్హంపూర్ నుంచి సుమారు 70

పిల్లలు నడక మొదలుపెట్టారా? – తల్లిదండ్రులుగా మీరు ఈ జాగ్రత్తలు తీసుకోవాలట!

నవమాసాలు మోసి బిడ్డకు జన్మ ఇచ్చిన తర్వాత ఆ తల్లి పడే ఆనందం అంతా ఇంతా కాదు. ఇక ఆ బిడ్డ బుడి బుడి అడుగులు వేస్తుంటే ఎంతగానో మురిసిపోతుంది. ప్రతి అడుగునూ మనసులో ముద్రించుకుంటుంది. అయితే సాధారణంగా పిల్లలు నాలుగు నుంచి పదిహేను నెలల లోపు.. నిలబడడం, కూర్చోవడం, నడవడం ఇలా ఒకదాని తర్వాత మరొకటి నేర్చుకుంటుంటారు. ఇక ఇలా నడిచే సమయంలో పిల్లలకు చిన్న చిన్న దెబ్బలు తగిలే అవకాశం కూడా ఉంది. కాబట్టి వారిని జాగ్రత్తగా కాపాడే బాధ్యత తల్లిదండ్రులదే అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు నడక నేర్చుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.పొడవు డ్రస్సులు వద్దు: పిల్లలు నడిచే సమయంలో పొడవు డ్రస్సులు వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ డ్రస్సులు వేసుకున్నప్పుడు వాళ్ల కాళ్ల కింద పడి ఇబ్బందిగా ఉంటాయని, ఒక్కోసారి వాటిని తట్టుకొని కింద పడిపోయే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అందుకే కనీసం నడిచే కాసేపైనా పొట్టి డ్రస్సులు వేయడం మంచిదని సూచిస్తున్నారు.

వాకర్‌తో కేర్‌ఫుల్‌గా: ఎప్పుడైతే పిల్లలు సొంతంగా నిలబడటం నేర్చుకుంటారో, వెంటనే వాళ్లకు వాకర్ ద్వారా సపోర్ట్ ఇవ్వాలంటున్నారు నిపుణులు. అంటే వాళ్లను వాకర్‌లో కూర్చోబెట్టాలని.. దాని వెనకాల తల్లిదండ్రులు స్తున్నారు నిపుణులు. ముఖ్యంగా బయటకు వెళ్లినప్పుడు షూస్ వేయడం మర్చిపోవ ద్దంటున్నారు. ఎందుకంటే నేలమీద నడిస్తే ఏవైనా గుచ్చుకోవడం, లేత పాదాలు కందిపోవడం లాంటివి జరిగే అవకాశం ఎక్కువని.. అలాగే నడిచేటప్పుడు ఒక్కసారి ముందుకు పడితే అరచేతులకు దెబ్బ తగిలే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అందుకే కనీసం నడిచే కాసేపైనా పొట్టి డ్రస్సులు వేయడం మంచిదని సూచిస్తున్నారు.



వాకర్‌తో కేర్‌ఫుల్‌గా: ఎప్పుడైతే పిల్లలు సొంతంగా నిలబడటం నేర్చుకుంటారో, వెంటనే వాళ్లకు వాకర్ ద్వారా సపోర్ట్ ఇవ్వాలంటున్నారు నిపుణులు. అంటే వాళ్లను వాకర్‌లో కూర్చోబెట్టాలని.. దాని వెనకాల తల్లిదండ్రులు స్తున్నారు నిపుణులు. ముఖ్యంగా బయటకు వెళ్లినప్పుడు షూస్ వేయడం మర్చిపోవ ద్దంటున్నారు. ఎందుకంటే నేలమీద నడిస్తే ఏవైనా గుచ్చుకోవడం, లేత పాదాలు కందిపోవడం లాంటివి జరిగే అవకాశం ఎక్కువని.. అలాగే నడిచేటప్పుడు ఒక్కసారి ముందుకు పడితే అరచేతులకు దెబ్బ తగిలే అవకాశం ఉంటుందంటున్నారు. కేవలం కాళ్లకు మాత్రమే కాకుండా వీలైతే చేతులకూ గ్లౌజులు వేయడం మరింత మంచిది అంటున్నారు నిపుణులు.

ఆ సమయంలో కూడా జాగ్రత్త ఉండాలి: ఇవి మాత్రమే కాకుండా పిల్లలు నడక నేర్చుకునే సమయంలో, ముఖ్యంగా రాత్రుళ్లు చాలా జాగ్రత్తగా వారిని కాపాడుకోవాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే రాత్రి మెలకువ వచ్చినప్పుడు చిన్నారులు నడవడానికి ప్రయత్నం చేస్తారని, ఈ నేపథ్యంలో అదుపు తప్పి కింద పడే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి, పిల్లల్ని పక్కనే పడుకోబెట్టి, మధ్యమధ్యలో వారిని ఓ కంట కనిపెడుతూ

సతీదేవి కుడికాలి బొటనవేలు పడిన శక్తిపీఠం- 500 ఏళ్ల తర్వాత ఎగిరిన ధ్వజ పతాకం- పావాగఢ్ మహాకాళి ఆలయ విశిష్టత ఇదే!



సతీదేవి శరీర భాగాలు పడిన పవిత్ర ప్రదేశాలు అష్టాదశ శక్తిపీఠాలుగా విరాజిల్లుతున్నాయి. సాక్షాత్తు శ్రీ ఆది పరాశక్తి శక్తి రూపాలే ఈ అష్టాదశ శక్తి పీఠాలని భక్తుల విశ్వాసం. ఆదిశంకరులు ఈ పద్దెనిమిది క్షేత్రాలనూ దర్శించి శ్రీచక్ర ప్రతిష్ఠ చేశారని చెబుతారు. అందుకే ఈ క్షేత్రాలు అత్యంత విశిష్టమైనవని చెబుతారు. వీటిల్లో సతీదేవి కుడికాలి బొటనవేలు పడిన పవిత్ర శక్తిపీఠం గురించిన విశేషాలు చూద్దాం.

పావాగఢ్ మహాకాళి

గుజరాత్‌లోనిమాత ఆలయం పంచమహల్ జిల్లాలో ఉన్న పావాగఢ్ పర్వతంపై కొలువై ఉన్న మహాకాళి అమ్మవారు వెలసిన క్షేత్రం భారతదేశంలోని ప్రముఖ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతోంది. సుమారు 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన ఆలయం చంపానీర్, పావాగఢ్ పురావస్తు ప్రాంతం యొక్క శిఖరాగ్రాన ఉంది. సతీదేవి కుడికాలి బొటనవేలు ఈ క్షేత్రంలో పడిందని, అందుకే ఈ స్థలం దివ్య శక్తికి కేంద్రంగా మారిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే లక్షలాది మంది భక్తులు దేవి నవరాత్రులలో మాత్రమే కాకుండా ఏడాది పొడవునా అమ్మవారి దర్శనం కోసం ఇక్కడికి వస్తుంటారు. ఈ పవిత్ర క్షేత్రం గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

500 ఏళ్ల తర్వాత ఎగిరిన ధ్వజ పతాకం

15వ శతాబ్దంలో సుల్తాన్ మహమూద్ బెగ్డా ఈ ప్రాంతాన్ని ముట్టడించి, పావాగఢ్ కోటతో పాటు ఆలయ శిఖరాన్ని ధ్వంసం చేశాడు. ఆపై గర్భగుడిపై 'సదన్‌షా పీర్' దర్గాను నిర్మించాడు. ధ్వంసమైన ఆలయ శిఖరం, దర్గా వివాదం కారణంగా ఈ ఆలయంపై దాదాపు 500 సంవత్సరాల పాటు జెండా ధ్వజ పతాకం ఎగరలేదు. ఎందుకంటే శాస్త్రాల ప్రకారం శిఖరం సంపూర్ణంగా ఉంటేనే ధ్వజారోహణ చేస్తారు. అనంతర కాలంలో ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదరడంతో, దర్గాను పక్కకు జరిపి ఆలయ శిఖరాన్ని పునర్నిర్మించారు. జూన్ 2022లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునర్నిర్మించిన ఆలయంపై 500 ఏళ్ల తర్వాత మళ్లీ పవిత్ర ధ్వజ పతాకాన్ని ఎగురవేశారు.

జగజ్జనని- కల్యాణ స్వరూపిణి

పావాగఢ్ మహాకాళి అమ్మవారిని ఆదిశక్తిగా, జగజ్జనినిగా, కల్యాణ స్వరూపిణిగా కొలుస్తారు. ఆలయ స్థల పురాణం ప్రకారం, విశ్వామిత్ర మహర్షి ఈ పర్వతంపై తపస్సు చేశారని, అమ్మవారి ఆరాధనతో ఈ స్థలం సిద్ధ పీఠం గా మారిందని ప్రతీతి. మహాకాళి అమ్మవారి ఈ ధామం గుజరాత్‌లోని మూడు ప్రముఖ శక్తిపీఠాలైన అంబాజీ, బహుచరాజీ పావాగఢ్‌లలో అత్యంత ప్రధానమైనదిగా పరిగణించబడుతుంది.

యంత్రానికి పూజ

మహాశక్తి పీఠంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రంలో గర్భాలయంలో మూడు అమ్మవారి స్వరూపాలు దర్శనమిస్తాయి. ప్రధాన పీఠంపై కుడివైపున కాళికా దేవి, ఎడమవైపు బహుచరా మాత వెలసి ఉండగా, మధ్యలో మహాకాళి మాత దర్శనమిస్తుంది. ఇక్కడ విశేషమేమిటంటే గర్భాలయంలో అమ్మవారి విగ్రహానికి బదులుగా కాళీ యంత్రాన్ని పూజించడం విశేషం.

పూజోత్సవాలు

శరన్నవరాత్రులలో అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పూజలు జరుగుతాయి. ఇక ప్రతి మంగళవారం, శుక్రవారం అమ్మవారి సమక్షంలో రాహుకాల పూజలు, కుంకుమ పూజలు విశేషంగా జరుగుతాయి. ఈ క్షేత్రంలో రాహుకాల పూజలు నిర్వహిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగుతాయని విశ్వాసం.

దర్శన ఫలం

పావాగఢ్ మహాకాళి అమ్మవారిని దర్శించి భక్తిశ్రద్ధలతో పూజిస్తే అమ్మవారి కృప వల్ల భయం, ఆటంకాలు, శత్రు పీడలు మరియు ప్రతికూల శక్తులు నశించి, సాధకుడికి ధైర్యం, శక్తిఆధ్యాత్మిక పురోగతి లభిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి

గుజరాత్ రాష్ట్రంలోని అన్ని ప్రధాన జిల్లా కేంద్రాల నుంచి పావాగఢ్ మహాకాళి క్షేత్రానికి చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యాలున్నాయి. సముద్ర మట్టానికి సుమారు 800 మీటర్ల ఎత్తులో వెలసి ఉన్న ఈ ఆలయానికి చేరుకోవడానికి మెట్ల సదుపాయంతో పాటు రోప్‌వే కూడా అందుబాటులో ఉంది.

జై మా పావాగఢ్ మహాకాళి!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

ముఖంపై "నల్లటి మచ్చలు" ఉన్నాయా? – ఇంట్లో లభించే పదార్థాలతో పోగొట్టుకోవచ్చట!



మహిళ జీవితంలో అత్యంత మధురమైన సమయం ప్రెగ్నెన్సీ. ఈ క్రమంలోనే పుట్టే బిడ్డ కోసం ఎంతగానో ఎదురుచూస్తుంటారు. ఇక గర్భం ధరించినప్పుడు మహిళ శరీరంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. అందులో పిగ్మెంటేషన్ ఒకటి. బుగ్గలు, నుదురు పైన ఏర్పడే నల్లటి మచ్చల కారణంగా ఒక్కోసారి ముఖంలో కళ లోపిస్తుంది. దీంతో చాలా మంది ఆందోళన చెందుతుంటారు. అయితే ఇంట్లోనే సులభంగా లభించే కొన్ని పదార్థాలు ఉపయోగించి ఈ సమస్యను పరిష్కరించవచ్చంటున్నారు నిపుణులు.

పిగ్మెంటేషన్?: గర్భధారణ సమయంలో పిగ్మెంటేషన్? అనేది సహజం అని నిపుణులు చెబుతున్నారు. వైద్య పరిభాషలో దీనిని 'మెలస్మా' లేదా 'ప్రెగ్నెన్సీ మాస్క్' అని పిలుస్తారంటున్నారు. శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల స్థాయిలు విపరీతంగా పెరుగుతాయని.. ఈ హార్మోన్ల మార్పుల వల్ల చర్మానికి రంగును ఇచ్చే 'మెలనిన్' ఉత్పత్తి చేసే కణాలు అతిగా ప్రేరేపించబడతాయని.. దీనివల్ల చర్మంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయంటున్నారు. ముఖ్యంగా బుగ్గలు, నుదురు, ముక్కు భాగాలపై ఏర్పడే నల్లటి మచ్చల వల్ల ముఖంలో సహజమైన కళ లోపిస్తుందంటున్నారు. ఈ క్రమంలో ఈ పదార్థాలు ఉపయోగపడతాయంటున్నారు.

కలబంద గుజ్జు: ముఖంపై ఉండే మచ్చలను తొలగించడంలో కలబంద ఎఫెక్టివ్?గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే టేబుల్‌స్పూన్ చొప్పున తేనె, కలబంద గుజ్జు తీసుకొని అందులో రెండు టేబుల్‌స్పూన్ల బొప్పాయి గుజ్జు వేసి ప్యాక్‌లాగా తయారుచేసుకోవాలంటున్నారు. దీన్ని మచ్చలున్న చోట రాసి అరగంట పాటు ఆరనివ్వాలని, ఆపై కడిగేసుకోవాలంటున్నారు. ఇలా తరచూ చేయడం వల్ల సమస్య తగ్గడంతో పాటు అక్కడ చర్మంపై ఏర్పడిన మృతకణాలు సైతం తొలగిపోయి స్కిన్? గ్లో అవుతుందని వివరిస్తున్నారు.ఆరెంజ్? పీల్?: విటమిన్? సి పుష్కలంగా ఉండే కమలా ఆరోగ్యానికి మంచిదన్న సంగతి తెలిసిందే. కేవలం పండు మాత్రమే కాదు దాని తొక్కలు కూడా చర్మానికి మేలు చేస్తాయంటున్నారు. ఈ నేపథ్యంలోనే కొన్ని కమలా తొక్కలను ఎండబెట్టి పొడి చేసుకుని.. ఇందులో పచ్చి పాలను చేర్చి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట అప్లై చేసి.. ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు.ఓట్స్?, టమాట, పెరుగు: ఈ మూడింటిని ఉపయోగించి కూడా ముఖంపై మచ్చలు తొలగించుకోవచ్చంటున్నారు. ఈ క్రమంలోనే రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్, అర టేబుల్‌స్పూన్ టమాట రసం, టేబుల్‌స్పూన్ పెరుగు తీసుకుని మిక్స్? చేసుకుని పేస్ట్‌లా తయారుచేసుకోవాలట. ఆ తర్వాత ఈ పేస్ట్?ను సమస్య ఉన్న చోట రాసుకొని ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే ఫలితం ఉంటుందంటున్నారు. ఎందుకంటే టమాటలోని సహజసిద్ధమైన బ్లీచింగ్ గుణాలు చర్మాన్ని శుభ్రపరుస్తాయని, ఓట్‌మీల్ ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్‌గా పనిచేసి సమస్యను తగ్గిస్తుందంటున్నారు. ఇక పెరుగు ముఖాన్ని స్మూత్?గా మారుస్తుందని చెబుతున్నారు.ఈ లోషన్? కూడా తప్పనిసరి: సన్‌స్క్రీన్ లోషన్లు రాసుకోకపోవడం వల్ల కూడా ఈ సమస్య తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి బయటికి వెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్ 30 సన్‌స్క్రీన్ రాసుకోవడం, ముఖాన్ని స్కార్ఫ్‌తో కవర్ చేసుకోవడం మాత్రం మరవకూడదని సూచిస్తున్నారు.డైట్? కూడా ముఖ్యమే: పిగ్మెంటేషన్‌ని తగ్గించుకోవడానికి ఆహారం విషయంలో కూడా శ్రద్ధ వహించడం అవసరం అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగానే దానిమ్మ, బెర్రీస్, నట్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే పదార్థాలతో పాటు కివీ, నిమ్మ, స్ట్రాబెర్రీ, కమలాఫలం, ద్రాక్ష వంటి విటమిన్-సి అధికంగా లభించే పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. ఇవి కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికీ మేలు చేస్తాయంటున్నారు.చివరగా, పైన చెప్పిన పదార్థాలు చర్మానికి మేలు చేసినా, అన్ని చర్మతత్వాల వారికి సరిపడకపోవచ్చని.. తద్వారా అలర్జీల బారిన పడే అవకాశం

రూ.10 లక్షల ముడుపుల బాగోతమా? అధికారుల మౌనమే అనుమానాలకు తావిస్తోందా?

- ప్రభుత్వ నిబంధనల కంటే ముడుపుల ఆరోపణలకే ప్రాధాన్యమా?
- కూల్చివేతల నాటకమా? మళ్లీ షెడ్డు నిర్మాణానికి తెరవెనుక సహకారమా?
- జేసీబీతో కూల్చిన షెడ్డు మళ్లీ నిర్మాణం.. అధికారుల చర్యలు కాగితాలకే పరిమితమా?
- కూల్చివేతల తర్వాత మళ్లీ పనులు ఎలా మొదలయ్యాయి? ఎవరి అండతో నిర్మాణం కొనసాగుతోంది?
- ముడుపుల ఆరోపణలపై విచారణ ఏదీ? అక్రమ నిర్మాణంపై చర్యలు ఎక్కడ?
- వార్తలు ప్రచురించినా చలనం లేని యంత్రాంగం!







కుత్బుల్లాపూర్ : నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే మౌనం వహిస్తే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? జేసీబీతో కూల్చివేసిన షెడ్డు మళ్లీ అదే స్థలంలో తలెత్తుతున్నా సంబంధిత అధికారులకు కనిపించడం లేదా? లేక కనిపిస్తున్నా కనిపించనట్లు వ్యవహరిస్తున్నారా? కొంపల్లి సర్కిల్--56 పరిధిలోని రామ్‌రెడ్డి నగర్‌లో భారీ షెడ్డు నిర్మాణ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది.

రూ. 10 లక్షల ముడుపుల ఆరోపణలు.. డిప్యూటీ కమిషనర్ సమాధానం ఏది?

ఈ నిర్మాణ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు డిప్యూటీ కమిషనర్‌కు అక్షరాలా రూ. 10 లక్షల ఆదాయం వచ్చిందంటూ స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలకు ఆధారాలేమిటి? డబ్బులు ఎవరు ఇచ్చారు? ఎవరు తీసుకున్నారు? ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై విచారణ జరిపించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై లేదా? ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదా?

కూల్చివేతల పేరుతో హడావుడి.. మళ్లీ నిర్మాణాలకు పచ్చజెండానా?

గతంలో అనుమతులు లేవనే కారణంతో జేసీబీతో షెడ్డు కూల్చివేతలు చేపట్టినట్లు చెబుతున్న అధికారులు, ఇప్పుడు అదే స్థలంలో తిరిగి నిర్మాణ పనులు జరుగుతున్నా ఎందుకు అడ్డుకోవడం లేదు? కూల్చివేతల తర్వాత మళ్లీ నిర్మాణం చేపట్టేందుకు ఎవరి అండ ఉంది? అనుమతులు లేకుంటే పనులు ఎలా సాగుతున్నాయి? అనుమతులు ఉంటే వాటిని ప్రజలకు ఎందుకు వెల్లడించడం లేదు?

వార్తలు ప్రచురించినా స్పందన శూన్యం!

ఈ వ్యవహారంపై ఇప్పటికే పత్రికల్లో కథనాలు ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి కనీస స్పందన లేకపోవడం మరిన్ని అనుమానాలకు కారణమవుతోంది. పత్రిక ల్లో వార్తలు వస్తేనే స్పందించాల్సిన అవసరం లేదా? ప్రజల ఫిర్యాదులు, ఆరోపణలు అధికారుల దృష్టికి చేరినా చర్యలు ఎందుకు కనిపించడం లేదు? క్షేత్రస్థాయి పరిశీలన చేశారా? నిర్మాణ పనులను నిలిపివేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా?

డిప్యూటీ కమిషనర్‌కు బహిరంగ ప్రశ్నలు!

రూ. 10 లక్షల ముడుపుల ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? నిర్మాణానికి సంబంధించిన అనుమతుల పత్రాలను బహిర్గతం చేస్తారా? గతంలో కూల్చివేసిన షెడ్డు తిరిగి ఎలా నిర్మాణమవుతోందో ప్రజలకు వివరిస్తారా? ఆరోపణలు నిజమని విచారణలో తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటారా?చట్టం ముందు అందరూ సమానమేనని చెప్పే అధికారులు.. ఆచరణలోనూ అదే నిరూపించాలి. కూల్చివేతలతో ప్రజలకు చూపించే హడావుడి ఒకవైపు.. అదే స్థలంలో తిరిగి నిర్మాణాలు కొనసాగడం మరోవైపు. ఈ ద్వంద్వ వైఖరికి సమాధానం చెప్పాల్సింది సర్కిల్--56 టౌన్ ప్లానింగ్ అధికారులే కాదు.. సంబంధిత డిప్యూటీ కమిషనర్ కూడా!

కుటుంబ కలహాల వల్ల మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య.



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 1

నిజాంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన షాదుల్ ఎ/శి నసర్, వయస్సు 50 సంవత్సరాలు, ఆటో డ్రైవర్‌గా పనిచేస్తు కుంటుబాన్ని పోషిస్తున్నారు గత కొన్ని రోజులుగా మద్యానికి అలవాటు పడటంతో కుటుంబ సభ్యులతో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. శనివారం రాత్రి షాదుల్ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడ్డాడు. ఆదివారం ఉదయం గంటలకు కుటుంబ సభ్యులు వెతకగా ఇంటి పైభాగంలోని పిల్లర్‌కు అమర్చిన ఇనుప రాడ్‌కు చున్నీతో ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మద్యపాన వ్యసనం, కుటుంబ సంబంధిత మనస్తాపం కారణంగానే షాదుల్ ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని చిన్న కుమారుడు ఎం.డి. సమీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట ఎస్.ఐ. రాజేష్ తెలిపారు.

తొందరలోనే బిజినేపల్లి ముఖ చిత్రం



బిజినేపల్లి:తొందరలోనే బిజినేపల్లి ముఖ చిత్రం ఈ విధంగా మారబోతుంది. విపరీతంగా పెరిగిన వాహనాల రద్దీతో నిత్యం రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలో విషాదం చోటుచేసుకుంటుంది అంతే కాకుండా దూర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు త్రీవ ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు విస్తరణ కన్నా ముందే భవిష్యతు జనాభాకు అవసరమయ్యే విధంగా డ్రైనజీ వ్యవస్థ, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు వంటి ఇతర మౌలిక వసతుల కల్పన చేపడితే బిజినేపల్లి రాబోయే రోజుల్లో సుందరమైన నగరంగా అభివృద్ధి చెందడంతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల వారికి కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. పెద్దలు ఆలోచించాలని మనవి

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మెదక్ జిల్లా బ్యూరో నవంబ్ 01

నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 29వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసానిచ్చే ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆయురారోగ్యాలతో ఉండాలని మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలని రేణుక ఎల్లమ్మ అమ్మవారిని వేడుకున్నారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవిని అవరోదించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, మాజీ మండల అధ్యక్షుడు లింగంగౌడ్,పంజా మహేందర్,ముత్యాల మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ మహేందర్, చింతల స్వామి,గరుగుల శ్రీనివాస్,రాజిరెడ్డి,మహేష్, నాగరాజు,మధు, నర్సింలు, మద్దికుంట శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం.బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం

- రామాయంపేటలో ఘనస్వాగతం పలికిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి
- తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో కేటీఆర్‌కు ఆహ్వానం.



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 01 బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆదిలాబాద్‌లోని డైట్ కాలేజీ మైదానంలో నిర్వహించనున్న రైతు గర్జన భారీ బహిరంగ సభకు వెళ్తున్న కేటీఆర్ ఆదివారం రామాయంపేట బైపాస్ రోడ్డులోని అధ్య హోటల్ వద్దకు చేరుకోగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు.మాజీ డిప్యూటీ స్పీకర్ , జిల్లా అధ్యక్షురాలు ఎం.పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆహ్వానించారు. కేటీఆర్ రాక సందర్భంగా రామాయంపేట బైపాస్ వద్ద పార్టీ శ్రేణుల్లో సందడి నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి తరానికి దిక్సూచి "స్ఫూర్తి మాణిక్యాలు" పుస్తకం

కొల్లాపూర్ : మానవీయ, నైతిక విలువలు అడుగంటి పోతున్న నేటి సమాజంలో, యువతను సన్మార్గంలో నడపడానికి "స్ఫూర్తి మాణిక్యాలు" పుస్తకం దిక్సూచి వంటిదని సాహితీ వేత్తలు కొనియాడారు. కొల్లాపూర్ నియోజకవర్గం, పానగల్ మండలం, చింతకుంట గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది, కవి, రచయిత సూగూరు కిషన్ రావు రచించిన "స్ఫూర్తి మాణిక్యాలు" పుస్తకాన్ని ఆదివారం కొల్లాపూర్ పట్టణంలో సాహితీ మిత్రులు ఆవిష్కరణ చేశారు. డా.పండ్ర ప్రగడ రామచందర్ రావు ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు వేదార్థం మధుసూదన శర్మ మాట్లాడుతూ, నేటి తరం యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా, క్రమశిక్షణ,అంకితభావం, దేశభక్తి,దైవ భక్తి కలిగి ఉత్తమ పౌరులుగా ఎదగడానికి చక్కటి నీతిని బోధించే సూక్తులతో కూడిన కవితలను కిషన్ రావు గారు ఈ పుస్తకంలో అందించారని అన్నారు.ఈ పుస్తకాన్ని ప్రతి విద్యార్థి తప్పక చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భారతి సంస్థ అధ్యక్షులు ఆమని కృష్ణ,న్యాయవాది భూజల భాస్కర్ రెడ్డి, కవులు,రచయితలు డా. గుడేలి శీను, రాఘవేందర్,మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



ఫిరోజ్‌గూడలో బియ్యం దుకాణంపై అధికారుల మెరుపు తనిఖీలు.. తక్కువ తూకం, జీఎస్టీ ఎగవేత గుర్తింపు!

-- 26 కిలోల బస్తాల్లో కిలోకు పైగా తక్కువ బియ్యం.. 569 బస్తాలకు జీఎస్టీ చెల్లించని వైనం -- యజమానిపై చర్యలకు అధికారుల నివేదిక

బాలానగర్ నవంబర్ 02 (పీపుల్స్ న్యూస్)

బియ్యం వ్యాపారంలో వినియోగదారులను మోసం చేస్తూ, ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న వ్యాపారులపై అధికారులు కొరడా ఝళిపించారు. బహిరంగ మార్కెట్‌లో కొన్ని రకాల బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ, తూనికలు--కొలతల శాఖ, పౌర సరఫరాల ప్రత్యేక తనిఖీ బృందం అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఫిరోజ్‌గూడలోని ఓ బియ్యం దుకాణంలో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అధికారుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 31న బాలానగర్ మండలం, కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఫిరోజ్‌గూడ, ప్లాట్ నంబర్ 17లో ఉన్న ఎం/ఎస్ హనుమాన్ ట్రేడర్స్‌లో పంచ సాక్షుల సమక్షంలో సంయుక్త తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణంలో విక్రయిస్తున్న బియ్యం బస్తాలను పరిశీలించగా ప్రకటించిన బరువుకు, వాస్తవ బరువుకు మధ్య వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు.



-- 26 కిలోల బస్తాల్లో తక్కువ బియ్యం.....

భరణి సమ్రాట్ బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్న 26 కిలోల బియ్యం బస్తాలను తనిఖీ చేయగా ఐదు బస్తాల్లోనూ తక్కువ తూకం ఉన్నట్లు తేలింది. వీటి వాస్తవ బరువులు వరుసగా 25.240, 25.240, 25.190, 25.220, 25.210 కిలోలుగా నమోదయ్యాయి.అదేవిధంగా జై శ్రీరామ్ (స్టీమ్) బ్రాండ్‌కు చెందిన 26 కిలోల బియ్యం బస్తాలను పరిశీలించగా, ఐదు బస్తాల్లోనూ తక్కువ బరువు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి బరువులు వరుసగా 25.110, 25.200, 25.100, 25.050, 25.100 కిలోలుగా ఉన్నట్లు వెల్లడించారు.

-- 569 బస్తాలకు పన్ను చెల్లించలేదని గుర్తింపు!.....!

దుకాణంలో నిల్వ ఉంచిన మొత్తం 569 బియ్యం బస్తాలకు సంబంధించి వర్తించే ఐదు శాతం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లించలేదని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.

లైసెన్సులు లేకుండా వ్యాపారం.. రికార్డుల నిర్వహణలోనూ నిర్లక్ష్యం!

దుకాణ నిర్వహణకు అవసరమైన చెల్లుబాటు అయ్యే, పునరుద్ధరించిన వ్యాపార అనుమతి పత్రం, కార్మిక శాఖ అనుమతి పత్రం లేకుండానే వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. అంతేకాకుండా దుకాణంలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన సరుకు నిల్వ వివరాల బోర్డులు, ధరల పట్టికలు ఏర్పాటు చేయకపోవడంతో పాటు నిల్వల వివరాలను నమోదు చేసే రిజిస్టర్లను కూడా నిర్వహించడం లేదని అధికారులు గుర్తించారు.యజమానిపై చట్టపరమైన చర్యలకు సిఫార్సు ఈ ఉల్లంఘనలకు సంబంధించి హనుమాన్ ట్రేడర్స్ యజమాని పి. హరిప్రసాద్ (తండ్రి: పి. శివకుమార్) బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. తక్కువ తూకంతో బియ్యం విక్రయించడం, పన్ను చెల్లింపులు, వ్యాపార అనుమతులు, తప్పనిసరి రికార్డుల నిర్వహణలో నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలను నమోదు చేశారు. ఈ మేరకు మెదక్--మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరాల ఉప తహసీల్దార్ పంచనామా రూపొందించి, సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం దుకాణ యజమానిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. వినియోగదారులకు సరైన తూకంతో నాణ్యమైన సరుకులు అందించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవనే విషయాన్ని ఈ తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. తూకాల్లో మోసాలు, పన్ను ఎగవేతలు, అనుమతులు లేకుండా వ్యాపార నిర్వహణ వంటి అక్రమాలపై సంబంధిత శాఖలు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ లోని ప్రతి విద్యార్థి కి నాణ్యమైన భోజనం



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 01

తెలంగాణలో ఏ విద్యార్థి కూడా ఖాళీ కడుపుతో పాఠశాలకు వెళ్లకూడదు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం.ఒక గొప్ప లక్ష్యంగా మారి తెలంగాణ స్కూల్ అల్పాహారం ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని అమలు చేసే అవకాశం హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్కు ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ 20 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందుతుంది. ఈ స్థాయిలో విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించే కార్యక్రమం భారతదేశంలోనే ప్రత్యేకమైనది. భవిష్యత్తులో ఇది అతిపెద్ద ప్రోగ్రామ్‌గా నిలిచే అవకాశం ఉంది.వంటశాలల్లో ప్రత్యేకంగా రూపొందించిన యంత్రాలనుఉపయోగిస్తూ, మా సిబ్బంది ప్రతిరోజూ ఉదయం వేడి, తాజా, పరిశుభ్రమైన అల్పాహారాన్ని లక్షలాది మంది పిల్లలకు సమయానికి అందిస్తున్నారు.రోజు మంచి పోషకాహారం పొందే పిల్లలే రేపటి భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారు. తెలంగాణ పిల్లలకు సేవ చేసే ఈ గొప్ప అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి, ధన్యవాదాలు తెలిపారు.

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఉడ్తల విజయమ్మ ప్రభాకర్ రావు గారి ఆహ్వాన మేరకు వారి గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దకొత్తపల్లి మండల మాజీ జడ్పీటీసీ వర్యులు శ్రీమతి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ గారు మరియు గంట్రావుపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు గారు మారేడుమాన్ దిన్నే గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీ శ్రీధర్ రావు గారు వార్డు నెంబర్ భయ్యా ఆంజనేయులు మాజీ వార్డు నెంబర్ దాసర్ల శివుడు కొమ్ము నిరంజన్ ఘనముని స్వామి మేకల శంకరయ్య రాముడు బడే చంద్రయ్య దస్తగిరి యాదవ్ నాగరాజు జెట్టి శివశంకర్ నాగయ్య మంగలి లక్ష్మయ్య మేకల సుధాకర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

నార్సింగి నుండి మణికొండకు మున్సిపల్ కార్యాలయం మార్పు: బీఆర్ఎస్ పోరాటానికి లభించిన విజయం

మణికొండ:

నార్సింగిలో కొనసాగుతున్న మున్సిపల్ కార్యాలయాన్ని మణికొండలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలించాలని అధికారులు నిర్ణయించారు. బిఆర్ఎస్ (దీ=నా) పార్టీ నాయకులు చేపట్టిన సుదీర్ఘ పోరాటాలు, నిరసనల ఫలితంగానే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక పార్టీ నాయకులు తెలిపారు.?ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ --- సెప్టెంబర్ 10న మున్సిపల్ అధికారులకు అందించిన వినతిపత్రం, ఆ తర్వాత అక్టోబర్ 23న చేపట్టిన నిరసన కార్యక్రమం వల్లనే పాలనాయంత్రాంగం సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు ప్రజలకు సులభతర పాలన అందించడానికి తమ కృషి ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు.?మున్సిపల్ కార్యాలయం తరలింపునకు సహకరించిన సంబంధిత అధికారులకు స్థానిక బీఆర్ఎస్ పార్టీ, ప్రజల తరపున నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తుపానుపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలి. కలెక్టర్ ప్రతిమ సింగ్



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 01

అర్నబ్ తుపాను ప్రభావంతో వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు,
అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు
రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ పంటల నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో. అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.రైతులను ముందుగానే అప్రమత్తం చేసి పంట రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు అందించాలన్నారు. రైతులు తమ వరి కోతలను వాయిదావేసుకోవాలన్నారు పంటలు చేతికి వచ్చిన వరి ధాన్యాన్ని సంరక్షించుకోవాలని వర్షానికి ధాన్యం తడవకుండా రక్షించుకోవాలన్నారు
అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

సహాసంఘటన మంత్రిగా వెంకటేశ్వర్లు



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 01

డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు కర్ణాటక రాష్ట్ర సహా సంఘటన మంత్రిగా నియమితులు కావడం చాలా సంతోషకరం వారు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించలని, భారతీయ జనతా పార్టీ ఇంకా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

చీకటి సామ్రాజ్యానికి 'జంప్ జిలానీ' సర్పంచ్..!

- ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ గూటికి
- తప్పులు కప్పెట్టుకునేందుకే పార్టీ మార్పు
- అప్పులు ఎగ్గొట్టేందుకు అధికార పార్టీ ముసుగు
- బాధితులంతా ఇంటి చుట్టూ ప్రదక్షిణలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూ కబ్జాల చరిత్ర
- తాజాగా జిల్లా కేంద్రంలో 2 ఎకరాల భూమి కబ్జా..?



ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 1 (పీపుల్స్ న్యూస్)

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన సర్పంచ్ తీరుపై ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. అతని పేరు చెబితే చాలు, అందరి నోట అవినీతి, అక్రమాలు, భూ కబ్జాల చిట్టా బయటకు వస్తోందంటే అతని చరిత్ర ఏంటో అర్థం చేసుకోవచ్చు. సర్పంచ్ పదవి అనేది ప్రజా సేవ కోసం, కానీ ఈ సర్పంచ్ మాత్రం ఆ పదవిని తన అక్రమాలకు రక్షణ కవచంగా వాడుకుంటున్నాడనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. గ్రామంలో ఏ ఒక్కరిని అడిగినా అతని అవినీతి గురించి బహిరంగంగానే చెబుతారంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ అధికార పార్టీ నాయకులు అతన్ని ఎందుకు దగ్గరికి తీస్తున్నారో, అతని వెనుక ఉన్న అంతరార్థం ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదని సొంత పార్టీ నేతలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పార్టీలు మారడం అతని నైజం

ఆ సర్పంచ్ కు సిద్ధాంతాలు, నమ్మకాలు లేవు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవడం అతని నైజం. ఎందుకంటే గతంలో చేసిన తప్పులను, అక్రమాలను కప్పిపుచ్చుకోవాలన్నా, ప్రజల నుంచి, వ్యాపారుల నుంచి తీసుకున్న లక్షల రూపాయల అప్పులను ఎగ్గొట్టాలన్నా అధికార పార్టీ అండ అవసరం. అందుకే అతడు ఏపార్టీ అధికారం లోకి వచ్చిన ఆపార్టీ కండువా కప్పుకునేందుకు తను ముందు వరుసలో ఉంటాడు. పార్టీ కోసం కష్టపడ్డ వారికంటే అతనే పార్టీ కి అన్ని అన్నట్టుగా కనిపిస్తూ పలు కార్యక్రమాల్లో ఫోటోలు దిగడం పార్టీ లో తనే తోపు అన్నటుగా అందరికి చెప్పుకోవడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. ఒకప్పుడు ఒక పార్టీలో ఉండి ఆ పార్టీ నాయకులనే మోసం చేసి, ఆ తర్వాత ఇంకో పార్టీలోకి జంప్ అయ్యి, ఇప్పుడు మళ్లీ అధికార పార్టీలో చేరి తన పాత కేసులను, తన అప్పుల బాధల నుంచి తప్పించుకోవాలని చూస్తున్నాడని పలువురు చెబుతున్నారు. అధికార పార్టీ పేరు చెబితే ఎవరూ తనను ఏమీ చేయలేరనే ధీమాతోనే అతను ఈ విధంగా వ్యవహరిస్తున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.

రియల్ ఎస్టేట్ పేరుతో మోసాలు

రియల్ ఎస్టేట్ పేరుతో నమ్మిన ప్రజలను, దోస్తులను మోసం చేయడంలో ఈ సర్పంచ్ దిట్ట. ముఖ్యం గా వృద్ధులను వితంతువులను మాయమాటలతో నమ్మించి వారి నుంచి లక్షలు అప్పుగా తీసుకొని వారిని ఇబ్బంది పెట్టడంలో నేర్పరి.నిత్యం పది మంది బాధితులు అతని ఇంటి చుట్టూ తిరుగుతున్నా, అతను మాత్రం దొరకడు. ఒకవేళ దొరికినా, డబ్బులు అడిగిన వారిపై ఎదురు తిరగడం, నేను అధికార పార్టీలో ఉన్నా.. నాకు మంత్రి అండ ఉంది.. ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం అతని స్టైల్. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నా భయపడుతున్నారు.

భూ కబ్జాలే అతని ఫుల్ టైం జాబ్

అవినీతి వసూళ్లే కాదు, భూ కబ్జాల్లోనూ ఈ సర్పంచ్ కు ఉమ్మడి జిల్లాలోనే ప్రత్యేక రికార్డు ఉంది. ఎక్కడ ఖాళీ భూమి కనిపిస్తే అక్కడ వాలి, బినామీ పేర్లతో కబ్జా చేయడం అతని నైపుణ్యం. అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములను సైతం వదలడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా పట్టణాల్లోనే రియల్ ఎస్టేట్ వెంచర్లలో గుడి, వాటర్ ట్యాంక్, పార్కింగ్ కోసం వదిలిపెట్టే భూములను బై నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకుని అమాయకులకు అంటగట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. తాజాగా ములుగు జిల్లా కేంద్రంలోనే రెండు ఎకరాల విలువైన భూమిని కబ్జా చేశాడనే ఆరోపణ సంచలనంగా మారింది. అక్రమంగా డబ్బు సంపాదించి ఆ డబ్బుతోనే భూములు కొనడం అతనికి అలవాటు గా మారింది. అదేవిధంగా కబ్జా చేసిన భూములను అమ్మి సొమ్ము చేసుకోవడం అతనికి రొటీన్ అని తెలుస్తోంది. అయినప్పటికీ అలాంటి అవినీతిపరుడి కి అధికార పార్టీ నేతలు అండగా ఎందుకు నిలుస్తున్నారనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.

జగన్ రాజకీయ సమాధికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధం: ఎమ్మెల్యే ఆదినారాయణ



కడప, నవంబర్ 01: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రాజకీయ సమాధికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి పులివెందులతో సహా అన్ని చోట్లా ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ కుట్రలు, డ్రామాల టైమ్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. త్వరలోనే ప్రజాస్వామ్యం గెలవబోతోందని తెలిపారు. జమ్మలమడుగుకు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న తాను పులివెందుల్లో గూండాయిజం చేయడం ఏమిటని వైసీపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.జగన్ అనుకూల మీడియాలో తన పేరు పదేపదే ప్రస్తావించడం సరైనా పద్ధతి కాదని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. గతంలో వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి ఆ నేరం తమపై నెట్టే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పులివెందుల్లో వాళ్లే గుండాయిజం చేసి ఆ తప్పు తమపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.11 సీబీఐ, 9 ఈడీ కేసుల్లో ఉన్న దొంగలే నీతి నిజాయితీల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేక భయంతోనే తమపై కుట్రలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేడెక్కిన రాజకీయ వాతావరణం – వైఎస్సార్సీపీ–టీడీపీ మధ్య తోపులాట, భారీగా వాహనాలు దగ్ధం

కడప జిల్లా : రాష్ట్రవ్యాప్తంగా పురపాలక ఎన్నికల పోలింగ్ జోరుగా సాగుతుంది. ఈ క్రమంలో పలు పట్టణాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం, తోపులాటలు జరగడంతో పోలింగ్ మరింత రసవత్తరంగా మారింది. గొడవలకు పాల్పడుతున్న వర్గాలను పోలీసులు చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెస్తున్నారు. అలానే పలు పట్టణాల్లో పోలీసులు భారీగా మోహరించారు.వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల మున్సిపాలిటీ 18 వార్డు యర్రగుడిపల్లి వద్ద వైఎస్సార్సీపీ, టీడీపీ వర్గీయుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. బూత్?ల వద్దకు వైఎస్సార్సీపీ ఏజెంట్లను అనుమతించడం లేదని ఆ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. కడపలోని మానస కల్యాణ మండపం వద్ద ఏజెంట్ల పత్రాలను గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. దీంతో గందరగోళం నెలకొంది.పులివెందుల సమీపంలోని ఉలిమెల గ్రామంలో 3 కార్లు, 10 బైక్‌లు, ఓ ట్రాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. మంటల్లో 3 కార్లు, 10 బైక్‌లు, ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఉలిమెల్లకు చెందిన



మధుసూదన్‌రెడ్డి అనే వ్యక్తి తోట వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని మంటలు అదుపు చేశారు.బీటెక్ రవి గృహనిర్బంధం : పులివెందులలో టీడీపీ నాయకుడు బీటెక్ రవిని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ క్రమంలో బీటెక్ రవి మాట్లాడుతూ అల్లర్లు సృష్టించడానికి జగన్ కుట్ర పన్నారని ఆరోపించారు. పెద్దఎత్తున బయట ప్రాంతాల నుంచి రౌడీలను పిలిపించారని ఇప్పటికే పలుచోట్ల రాళ్ల దాడులు చేయిస్తున్నారని అన్నారు.కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపాలిటీలోని 33వ వార్డులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ, జనసేన అభ్యర్థుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలింగ్ కేంద్రం వద్ద ఇరువర్గాల మధ్య మాటామాటా పెరగడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి ఇరువర్గాలకు చెందిన వారిని పోలింగ్ కేంద్రం నుంచి పంపించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరువర్గాల వారిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన వారిపై దాడి : అనంతపురంలోని పలు డివిజన్?లలో టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయల మధ్య స్వల్ప గొడవలు చోటుచేసుకున్నాయి. 38వ డివిజన్ పరిధిలో టీడీపీ నేతలు గుర్తుతెలియని వ్యక్తులతో దొంగ ఓట్లు వేయిస్తున్నారంటూ వైఎస్సార్సీపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన వారిపై వెంబడించి దాడి చేశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. నుంచి పంపించేశారు. 40వ డివిజన్ పరిధిలో వైఎస్సార్సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించడానికి రాగా టీడీపీ నేతలు అడ్డుకునే ప్రయత్నం చేశారు.పుర ఎన్నికల సందర్భంగా కర్నూలు జిల్లా ఆదోనిలో 34వ వార్డు పరిధిలో వైఎస్సార్సీపీ–టీడీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం జరిగింది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారంటూ ఇరుపార్టీల కార్యకర్తలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అక్కడ్నుంచి పంపేయడంతో వివాదం సద్దుమణిగింది.

అర్నబ్ తుపాను నష్టం రూ.4,764 కోట్లు కేంద్ర బృందానికి నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి:తుపాను నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నివేదిక రూపొందించి శనివారం కేంద్ర బృందానికి అందించింది. అర్నబ్ తుపానుతో రూ.4,764 కోట్లు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదికలో వివరించారు. 3.75 లక్షల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని 3,365 కిలోమీటర్ల పరిధిలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులు కోతకు గురయ్యాయని తెలిపారు. వేర్వేరు ఘటనల్లో 9 మంది మృతి చెందారని రాష్ట్ర బృందం కేంద్ర బృందానికి నివేదించింది.అర్నబ్ అతితీవ్ర తుపాను రాష్ట్రంలో పెను బీభత్సమే సృష్టించిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందానికి నివేదించింది. అక్టోబరు 26 నుంచి 3 రోజుల పాటు 16 జిల్లాల్ని వణికించిన అర్నబ్ వివిధ రంగాలకు రూ.4,764 కోట్ల నష్టాన్ని మిగిల్చిందని నివేదికలో తెలిపింది. వరి, ఉద్యానపంటలు నేలమట్టమయ్యాయని వలలు, పడవలు దెబ్బతిన్నాయని, రోడ్లు కోతకు గురయ్యాయని వివరించింది. అన్ని రంగాలనూ అతలాకుతలం చేసిన అర్నబ్ వేర్వేరు ఘటనల్లో 9 మందిని బలి తీసుకుందని కేంద్ర బృందానికి తెలిపింది. ఎల్‌నినో నేపథ్యంలో ప్రతికూల పరిస్థితుల్లో సాగు చేస్తున్న రాష్ట్ర రైతాంగం అర్నబ్ ధాటికి అతలాకుతలమైందని 2,253 గ్రామాల్లోని 3.33లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు ప్రాథమిక అంచనాల్లో తేల్చారు. 4.63లక్షల మంది రైతులకు పెట్టుబడి రాయితీగా రూ.520 కోట్లు చెల్లించాలని 2.70లక్షల ఎకరాల్లో వరి దెబ్బతిందని వివరించారు.216 మండలాల్లోని



1,318 గ్రామాల్లో ఉద్యాన పంటల్నీ అర్నబ్ తుపాను తుడిచిపెట్టిందని 80,822 మంది రైతులకు చెందిన 23,383 హెక్టార్లలో కొబ్బరిచెట్లకు తీవ్రనష్టం వాటిల్లిందని ప్రాథమిక నివేదకలో స్పష్టం చేసింది. రూ.739 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనా వేసినట్లు వివరించింది. అరటి 15,600 హెక్టార్లు, కూరగాయ పంటలు 4,036, కొబ్బరి 1,243, బొప్పాయి 716 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని తెలిపింది. అలాగే 8 జిల్లాల్లో 2,366 పడవలు ధ్వంసమయ్యాయని 3,308 వలలు దెబ్బతిన్నాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందానికి వివరించింది. 4,795 హెక్టార్లలో ఆక్వా చెరువులకు నష్టం జరిగిందని, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.70.46 కోట్లు, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.12 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించింది. 10 జిల్లాల్లో 272 పశువులు చనిపోయాయని రూ.1.52 కోట్ల పరిహారం చెల్లించాలని తేల్చామని కేంద్ర బృందానికి వివరించారు.948 గ్రామాలపై అతితీవ్ర ప్రభావం : గుంటూరు నుంచి శ్రీకాకుళం వరకు 16 జిల్లాల్లోని 948 గ్రామాలపై అతితీవ్ర తుపాను ప్రభావం చూపిందన్న నివేదికలో తెలిపిన అధికారులు 6 లక్షల 257 మంది ప్రభావితం అయ్యారని నివేదించారు. 81,306 మందిని పునరావాస శిబిరాలకు తరలించారని తీవ్రగాలులకు 6,659 ఇళ్లు ధ్వంసమయ్యాయని మొత్తం రూ.16.51 కోట్ల నష్టం జరిగిందని కోనసీమ జిల్లాలోనే 6,328 ఇళ్లు దెబ్బతిన్నాయని కేంద్ర బృందానికి చెప్పారు. తీరం దాటేటప్పుడు వీచిన గాలుల ధాటికి ఈపీడీసీఎల్ పరిధిలో 4,999 గ్రామాలు, సీపీడీసీఎల్ పరిధిలో 1,267 గ్రామాల్లో అంధకారం నిండిందన్న రాష్ట్ర అధికారులు 31.46లక్షల గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్తు సర్వీసులకు సరఫరాపై ప్రభావం పడిందని, ఇంధన రంగానికి 1,233 కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు.రహదారులు భవనాలశాఖ పరి కలిగిందని తెలిపారు. అత్యధికంగా పశ్చిమగోదావరి జిల్లాలో 552 కిలోమీటర్లు, కోనసీమ జిల్లాలో 396 కిలోమీటర్ల పరిధిలో నష్టం జరిగిందని తెలిపారు. తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ పనులకు రూ.1,439 కోట్లు అవసరమని అంచనా వేశారు. పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని 917 కిలోమీటర్ల విస్తీర్ణంలోని రోడ్లు దెబ్బతిన్నాయని పునరుద్ధరణకు 184.60 కోట్లు అవసరమని తెలిపారు. 70 తాగునీటి పథకాలపై ప్రభావం పడిందని పేర్కొన్నారు.

అనంతపురం 45వ డివిజన్‌లో ఉద్రిక్తత.. రాళ్ల దాడిలో టీడీపీ నేతలకు గాయాలు



అనంతపురం, నవంబర్ 01: రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో అనంతపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. నగర పాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్‌లో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఎన్నికల సామాగ్రిని ధ్వంసం చేసి దౌర్జన్యానికి దిగారు. దొంగ ఓట్లు వేస్తూ రిగ్గింగ్‌కు తెగబడ్డారు. వారిని టీడీపీ నేతలు అడ్డుకోబోయారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ మూకలు.. వారిపై రాళ్లతో దాడికి దిగారు.
వైసీపీ నేతల దాడిలో ఇద్దరు టీడీపీ నేతలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పోలింగ్ జరుగుతున్న వేళ.. వైసీపీకి చెందిన కార్పొరేటర్ అభ్యర్థి అనిల్ రెడ్డి పులివెందుల నుంచి భారీగా జనాన్ని తెప్పించుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. పోలింగ్ కేంద్రంలోకి అనిల్ రెడ్డి చొరబడి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

బంగాళాఖాతంలో 'మురసు' తుఫాన్.. ప్రస్తుత పరిస్థితి ఇది.

అమరావతి, నవంబరు 1: బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుఫాన్ క్రమంగా బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 27 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తుఫాన్.. ప్రస్తుతం చెన్నైకి 480 కిలోమీటర్లు, నెల్లూరుకు 550 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 560 కిలోమీటర్లు, ఒంగోలుకు 600 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 610 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ



వెల్లడించింది.తుఫాన్ సోమవారం ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా బలపడే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము మధ్య నెల్లూరు–నరసాపురం మధ్య తీరాన్ని దాటే అవకాశముందని అంచనా వేసింది. తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.సోమవారం నాడు కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

పోలింగ్ కేంద్రాల్లో వైసీపీ ఏజెంట్లుగా రౌడీషీటర్లు

కర్నూలు, నవంబర్ 1:
కర్నూలులోని టంగుటూరి ప్రకాశం పంతులు స్కూల్‌లో మంత్రి టీజీ భరత్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలులో మున్సిఎల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా జరుగుతోందని మంత్రి తెలిపారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారంటూ ప్రశంసించారు. చిన్నచిన్న అవాంఛనీయ ఘటనలకు వైసీపీ నాయకులే కారణమని ఆరోపించారు. సందర్భంగా మంత్రి టీజీ భరత్ వైసీపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. 'పోలింగ్ కేంద్రాల్లో రౌడీషీటర్లను ఏజెంట్లుగా కూర్చోబెట్టి ఓటర్లను భయపెట్టేందుకు వైఎస్ఆర్‌సీపీ ప్రయత్నిస్తోంది. మరోవైపు నిబంధనలు పాటించకుండా ఆ పార్టీ నేతలు ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు



అందరికీ సమానమే. వాటిని ప్రతి ఒక్కరూ పాటించాలి' అని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నాయకుల రెచ్చగొట్టే చర్యలను కూటమి కార్యకర్తలు ఎంతో సహనంతో ఎదుర్కొంటున్నారని మంత్రి చెప్పారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు.కర్నూలులో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని భరత్ అన్నారు. 'ప్రతి ఓటరూ ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. కర్నూలులో 55 నుంచి 60 శాతం పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నాం. ప్రజలంతా ఎన్నికల సరళిని గమనిస్తున్నారు. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి. ప్రజల తీర్పే అంతిమం' అని ఆయన వెల్లడించారు.

రాబోయే 48 గంటలు కీలకం.. బెంగళూరులో రాప్తాడు బాలికను పరామర్శించిన మంత్రి లోకేశ్

అమరావతి:రాప్తాడు పాఠశాలలో దుండగుడి దాడిలో అత్యంత దారుణంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించిన బాలికను ఆయన ఆదివారం స్వయంగా వెళ్లి చూశారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునే వరకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ



సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు."రాప్తాడులో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఇలాంటివి జరగాల్సింది కాదు. విషయం తెలిసిన వెంటనే పోలీసు, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేశాను. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు దాదాపు 8 గంటల పాటు శ్రమించి బాలికను విషమ పరిస్థితి నుంచి గట్టెక్కించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించాం. ప్రస్తుతం బాలికను ఐసీయూకి తరలించారు. రాబోయే 48 గంటలు చాలా కీలకం. మనందరి ప్రార్థనలు ఆ బిడ్డకు ఎంతో అవసరం. ఆమె మన బిడ్డ, మనందరి మద్దతుతో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి" అని లోకేశ్ ఆకాంక్షించారు.ఈ ఘటనపై ప్రభుత్వం చాలా తీవ్రంగా స్పందించిందని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలలో 'భవిత' సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ నిర్మాణ పనులకు వచ్చే కార్మికుడి ముసుగులో దుండగుడు పాఠశాలలోకి ప్రవేశించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇది కచ్చితంగా భద్రతా లోపమే. ప్రధానోపాధ్యాయుడి అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ నిర్మాణ పనుల వల్ల ఈ లోపం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటాం" అని వివరించారు. దాడిని అడ్డుకునే క్రమంలో గాయపడిన మరో బాలిక అనంతపురంలో చికిత్స పొందుతోందని, ఆమె క్షేమంగా ఉందని తెలిపారు. బాధితురాలి గుర్తింపును గోప్యంగా ఉంచాలని, ఆమె కోలుకునే క్రమంలో మీడియా కూడా సహకరించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్.. వైసీపీ ఫేక్ ప్రచారం

అమరావతి:"ఫేక్ జగన్, ఫేక్ షెడ్యూల్ ఇచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారు" అంటూ పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి వైఎస్ జగన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓటు వేయడా నికి పులివెందుల వచ్చిన జగన్, తన అనుచ రులతో దౌర్జన్యాలు చేయించి, తిరిగి టీడీపీపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. యథేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడుతున్న వైసీపీకి ప్రజా స్వామ్యం గురించి మాట్లాడే అర్హతే లేదని ఒక వీడియో సందేశం ద్వారా



ధ్వజమెత్తారు. హెలికాప్టర్ ల్యాండింగ్ వివాదంపై బీటెక్ రవి స్పందిస్తూ, "పోలీసులకు తప్పుడు హెలికాప్టర్ షెడ్యూల్ ఇచ్చింది జగన్ రెడ్డి. నిర్దిష్ట సమయం కంటే ముందే వచ్చినా పోలీసులు ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. అయినా, హెలికాప్టర్ ల్యాండింగ్‌కు , ఇంధన ం అయిపోవడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చిందని సాక్షి మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు.

స్పోర్ట్స్ , బిజినెస్ న్యూస్

టీమిండియాకు వజ్రంలాంటోడు దొరికాడు



న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా యువ ఆటగాళ్లు అంచనాలకు మించి రాణిస్తూ క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తన అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలో నమన్ బ్యాట్‌తో తన సత్తాను చాటాడు, మూడో టీ20లోనూ తన జోరును కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో, టీమిండియా మాజీ కెప్టెన్ అజింక్య రహానే యువ ఆటగాళ్ల ప్రదర్శనపై కీలక వ్యాఖ్యలు చేశారు. సోనీ లివ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన నమన్ ధీర్, అభిషేక్ శర్మల గురించి ప్రస్తావించారు.నమన్ ధీర్ ప్రదర్శన పట్ల రహానే ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. నమన్ ధీర్ రూపంలో భారత్‌కు ఒక అరుదైన వజ్రం దొరికిందని రహానే కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా ఉండే నమన్ ధీర్ మైండ్‌సెట్ తనకు బాగా నచ్చిందని ఆయన అన్నారు. నిజంగా అతడి రూపంలో భారత జట్టుకు ఒక వజ్రం లాంటి ప్లేయర్ దొరికాడని, మునుముందు మ్యాచుల్లో అతడు గొప్ప ఫినిషర్‌గా ఎదుగుతాడని, అంతేకాకుండా మంచి ఆల్‌రౌండర్‌గా తనవంతు టీమిండియాకు కృషి చేస్తాడని రహానే విశ్వాసం వ్యక్తం చేశారు. నమన్ నిలకడైన ప్రదర్శన జట్టుకు ఎంతో ఉపయుక్తమని ఆయన అభిప్రాయపడ్డారు.అతను అన్న మాటలు గుర్తొచ్చాయి.. అందుకే అంతగా కసిగా చితక్కొట్టా..!ఇక, మూడో టీ20లో మరో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రదర్శన పైన అందరి కళ్ళు ఉన్నాయని రహానే పేర్కొన్నారు. ఇప్పటివరకు తొలి రెండు మ్యాచ్‌లలో నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని బలంగా భావిస్తోంది. సిరీస్ విజయం కోసం అభిషేక్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడాలని రహానే కోరుకున్నారు. అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడని, అయితే ఈ టూర్‌లో ఇంకా అతని నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ రాలేదని రహానే అన్నారు. అభిషేక్ శర్మ ఆరంభంలోనే పరుగులు సాధిస్తే టీమిండియాకు చాలా మంచిదని, అది జట్టుకు బలమైన పునాది వేస్తుందని ఆయన చెప్పారు. సంజు కూడా మంచి టచ్‌లో ఉన్నారని, తొలి టీ20లో ఇప్పటికే కీలక ఇన్నింగ్స్ ఆడాడని రహానే గుర్తుచేశారు. ఇప్పుడు అభిషేక్ శర్మ కూడా 50కి పైగా పరుగులు సాధిస్తే భారత్‌కు తిరుగు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నమన్ ధీర్ నుంచి మరోసారి మంచి నాక్ ఆశిస్తున్నానని రహానే పేర్కొన్నారు.కాగా, వెల్లింగ్టన్ వేదికగా జరిగే మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు, సిరీస్‌ను నిలబెట్టుకోవాలని న్యూజిలాండ్ కూడా తీవ్రంగా ప్రయత్నించే అవకాశం ఉంది. దీంతో మూడో టీ20 హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది, ఈ మ్యాచ్‌లలో యువ ఆటగాళ్ల ప్రదర్శన కీలకం కానుంది. రహానే వ్యాఖ్యలు యువ ఆటగాళ్లకు మరింత ప్రోత్సాహాన్ని అందించనున్నాయి.

ఆన్‌లైన్ మోసాల్లో డబ్బులు కోల్పోయారా..? ప్రతీఒక్కరికీ రూ.25 వేలు.



డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారికి ఊరటనిచ్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. 2027 జనవరి 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ తీసుకురానుంది. డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారిని ఆదుకోనుంది. ఇందుకోసం బాధితులకు పరిహారం అందించనుంది. బాధితులు తాము నష్టపోయిన సొమ్ములో 85 శాతం వరకు పరిహారం పొందవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఈ రూల్స్ వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తాయి. ఈ నిబంధనలు ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటాయి. డిజిటల్ మోసాలకు గురై బ్యాంక్ అకౌంట్లలోని సొమ్మును కోల్పోయినప్పుడు ఫిర్యాదులకు సంబంధించి కస్టమర్ బాధ్యతను నిరూపించాల్సిన భారాన్ని కూడా బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది.ఎంతవరకు పరిహారం పొందవచ్చు..?సైబర్ నేరాల వల్ల రూ.50 వేలలోపు మోసపోయిన సమయంలో బాధితులకు ఈ పరిహారం అందుతుంది. 85 శాతం వరకు లేదా రూ.25 వేల వరకు.. ఈ రెండింటిల్లో ఏది తక్కువ విలువైతే అంత సొమ్ము పరిహారంగా అందిస్తారు. అయితే జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఇది అందిస్తారు. ప్రతీసారి జరిగే సైబర్ మోసాలకు వర్తింపచేయరు. రికవరీ అయిన మొత్తాన్ని తీసివేసిన తర్వాత మీరు కోల్పోయిన నష్టంలో 85 శాతం లేదా రూ.25 వేలల్లో ఏది తక్కువ మొత్తం అయితే అంత అందుతుంది. ఉదాహరణకు చూస్తే ఒక వ్యక్తి రూ.40 వేలు నష్టపోతే ఎలా లెక్కిస్తారంటే.. 85 శాతం అంటే రూ.34 వేలు అవుతుంది. కానీ ఆర్బీఐ గరిష్ట పరిమితిని రూ.25 వేలు మాత్రమే నిర్ణయించింది. దీంతో రూ.25 వేలు మాత్రమే అందుతాయి. రూ.20 వేలు కోల్పోయిన సమయంలో బ్యాంక్ రూ.10 వేలు రికవరీ చేస్తే.. నికర నష్టం రూ.10 వేలు అవుతుంది. అప్పుడు 85 శాతం చొప్పున అంటే రూ.8,500 పరిహారం అందుతాయి. రూ.50 వేలకు మించి కోల్పోతే ఈ జాబితాలో రావు నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారు..?నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యతను బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది. కస్టమర్ ఫిర్యాదు చేసిన తర్వాత విచారణ జరపాలి. అనంతరం రికవరీ చేసిన సొమ్మును సర్దుబాటు చేసిన తర్వాత పరిహారాన్ని లెక్కించి అకౌంట్లో జమ చేయాలి. బ్యాంకులు ఈ పరిహారం చెల్లించినా.. ఆ తర్వాత దీనిని బ్యాంకులు, ఆర్బీఐ పంచుకుంటాయి. అయితే పరిహారం అందుకోవాలంటే మోసం జరిగిన ఐదు

: ఆస్ట్రేలియా ఆధిపత్యానికి చెక్.. ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపిన సౌతాఫ్రికా


దుమ్ములేపిన దక్షిణాఫ్రికా

టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యానికి సౌతాఫ్రికా బ్రేక్ వేసింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో కంగారూలను 176 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి పట్టుతో కనిపించిన ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా బౌలర్లు ఊహించని షాక్ ఇచ్చారు. 288 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 111 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. అంతేకాదు, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా దక్కించుకుంది.2018 నాటి వివాదాస్పద మైదానంలో చారిత్రక విజయంఈ మ్యాచ్‌కు న్యూలాండ్స్ మైదానం మరో ప్రత్యేకతను తీసుకొచ్చింది. 2018లో ఇదే వేదికపై ఆస్ట్రేలియా జట్టుకు సంబంధించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఆ ఘటన తర్వాత దాదాపు ఎనిమిదేళ్లకు ఇరు జట్లు మళ్లీ ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడాయి. ఈసారి మాత్రం ఆస్ట్రేలియాకు చేదు అనుభవం ఎదురైంది. నిర్ణయాత్మక మూడో టెస్టులో సౌతాఫ్రికా చివరి రోజు అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. దీంతో సిరీస్‌తో పాటు టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 స్థానాన్ని కూడా అందుకుంది.111 పరుగులకే కంగారూల ప్యాకప్288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. మాట్ రెన్‌షా పరుగుల ఖాతా తెరవకుండానే రబాడ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మార్నస్ లబుషేన్ 4, ట్రావిస్ హెడ్ 14, జోష్ ఇంగ్లిస్ 4, అలెక్స్ క్యారీ 2 పరుగులకే అవుటయ్యారు. కూపర్ కొన్నోలీ, మిచెల్ స్టార్క్ డకౌట్ అయ్యారు. దీంతో ఆసీస్ ఓటమి దిశగా సాగింది. కామెరాన్ గ్రీన్ 27 పరుగులు, కెప్టెన్ పాట్ కమిన్స్ 11 పరుగులు చేశారు. నాథన్ లయన్ 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు.

హార్మర్ స్పిన్‌కు ఆసీస్ బ్యాటర్లు బోల్తా

సౌతాఫ్రికా విజయంలో సైమన్ హార్మర్ కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టి 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ మూడు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని వేగవంతం చేశాడు. చివరికి

ఫ్లిప్‌కార్ట్‌లో చీర రిటర్న్ చేయబోయి భారీ మోసం.



ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని భారీగా డబ్బు నష్టపోయే ప్రమాదం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ మహిళకు ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేసిన చీరను తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలనుకున్న ఆమె.. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని ఏకంగా రూ.99,518 కోల్పోయింది. అసలు ఏం జరిగిందంటే? రూ.674 చీర కొనుగోలు.. రీఫండ్ కోసం ఎదురుచూపులు:ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే మహిళ ఫ్లిప్‌కార్ట్‌లో రూ.674 విలువైన చీరను కొనుగోలు చేసింది. అయితే ఆ చీర ఆమెకు నచ్చకపోవడంతో తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం రిటర్న్ రిక్వెస్ట్ పెట్టింది. ఏడు రోజులు గడిచినా ఆమె ఖాతాలో రీఫండ్ డబ్బులు జమ కాలేదు. దీంతో ఆర్డర్‌కు సంబంధించిన నంబర్‌కు ఫోన్ చేసి తన డబ్బుల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించింది. ఇదే ఆమెకు పెద్ద సమస్యగా మారింది.స్క్రీన్ షేర్ చేయించుకుని.. ఖాతా ఖాళీ!రీఫండ్ ఇప్పిస్తామని చెప్పిన సైబర్ నేరగాళ్లు ఆమెను నమ్మించారు. డబ్బులు తిరిగి రావాలంటే మొబైల్ స్క్రీన్‌ను షేర్ చేయాలని, ఫోన్‌కు వచ్చిన గిఫ్ట్ కార్డు కూపన్‌ను ఓపెన్ చేయాలని సూచించారు. వారి మాటలు నమ్మిన ఆకాంక్ష అలా చేయడంతో నేరగాళ్లు ఆమె మొబైల్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఆమె బ్యాంకు ఖాతా నుంచి విడతల్లో డబ్బులు మాయమయ్యాయి. మొదటిసారి రూ.10,000, రెండోసారి రూ.10,000, మూడోసారి రూ.19,999, నాలుగోసారి రూ.55,000, ఐదోసారి రూ.4,495 చొప్పున డబ్బులు కట్ అయ్యాయి.మొత్తంగా రూ.99,518 ఆమె ఖాతా నుంచి మాయమయ్యాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించినప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలిసిన వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించినప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన ఘటనపై కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు తెలుస్తోంది.

8 బంతుల్లో 4 పరుగులు.. ఆ ట్రిక్ మిస్ అయిందిగా.



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉంది. రెండో టీ20లో టీమిండియా విజయం సాధించినా.. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మాత్రం బ్యాటింగ్‌లో పెద్దగా అవకాశం దక్కలేదు. కేవలం 8 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 4 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వైభవ్ ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయాడు. కొత్త పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతడిలో కొంత ఆందోళన కనిపించిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు.వైభవ్ వరుసగా 8 బంతులు ఎదుర్కొన్నా షాట్లలో సరైన టైమింగ్ కనిపించలేదని అశ్విన్ పేర్కొన్నాడు. అలాంటి సమయంలో ప్రతి బంతినీ బౌండరీకి తరలించాలనే ఆలోచనకు బదులుగా స్ట్రైక్ రొటేట్ చేయాలని వైభవ్‌కు సూచించాల్సిందని తెలిపాడు.ఎక్కువమంది చదివినది: ×చీణ జం చ్గీ: కివీస్‌తో వన్డే సిరీస్.. బుల్లెట్ షాట్లతో కోహ్లీ లోడింగ్.. రోకో జోడీ బయల్దేరేది ఎప్పుడంటే?"వైభవ్ ప్రశాంతంగా కనిపించలేదు. అతడికి స్ట్రైక్ రొటేట్ చేయమని చెప్పాల్సింది. ఆ ట్రిక్ మిస్ అయింది" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పాడు.యువ ఆటగాడికి ఇదొక విలువైన పాఠం..వైభవ్‌కు ఈ ఇన్నింగ్స్ ఒక మంచి పాఠంగా ఉపయోగపడుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. విదేశీ పర్యటనల్లో పరిస్థితులను అర్థం చేసుకోవడం యువ బ్యాటర్‌కు అంత సులభం కాదని చెప్పాడు.ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు జింబాబ్వే టూర్‌లో కూడా వైభవ్ సీనియర్ టీమిండియాతో అనుభవం సంపాదిస్తున్నాడని గుర్తు చేశాడు. ఇలాంటి ప్రతి మ్యాచ్ అతడి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు.వైభవ్‌పై తొందర అవసరం లేదు..వైభవ్‌ను వెంటనే ప్రతీ మ్యాచ్‌లో ఆడించాలనే ఒత్తిడి టీమ్ మేనేజ్‌మెంట్‌పై ఉండకూడదని అశ్విన్ స్పష్టం చేశాడు. సంజూ శాంసన్ (ఝుఅయిబ ఝుఎంశీఅ), అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది. మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా? మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర



3 వేల మంది న్యాయ సలహాదారులా.. స్వచ్ఛంద ఉద్యమం చేపట్టనున్న ధనుష్

తమిళనాడు రాజకీయాల గురించి ఇప్పుడు ఆసక్తికర చర్చ నడుస్తుంది. ఇటీవలే సొంతంగా పార్టీ ప్రారంభించి అఖండమైన మేజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు విజయ్ దళపతి. ఇప్పుడు ఆయన దారిలో మరో హీరో ధనుష్ సైతం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ హీరో త్వరలోనే రాజకీయ ప్రవేశం చేయనున్నారనే ప్రచారం తమిళనాడు సినీ వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇప్పటివరకు ఈ విషయం పై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ నెట్టింట మాత్రం రోజుకో వార్త హల్చల్ చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా మరో న్యూస్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం ధనుష్ అభిమాన సంఘాన్ని స్వచ్ఛంద సంస్థగా మార్చి రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది న్యాయసలహాదారులను నియమించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆన స్వచ్ఛంద సంస్థ 234 నియోజకవర్గాల కోసం ఏసీ సౌకర్యాలతో కూడిన ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతుందని ప్రచారం జరుగుతుంది.అభిమాన సంఘం ఒక స్వచ్ఛంద సంస్థగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో, రాజకీయ మార్గంలో భవిష్యత్తులో తలెత్తే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడానికి ఈ న్యాయ సలహాదారులను నియమించనున్నట్లు సమాచారం. మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ వీరిని నియమిస్తే, ప్రతి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో న్యాయ సలహాదారులు అందుబాటులో ఉంటారని అంటున్నారు. భవిష్యత్తులో ధనుష్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహకులపై ఉన్న కేసులను పరిష్కరించడంలో, నిరసనల సమయంలో తలెత్తే చట్టపరమైన సమస్యలలో, స్థానిక సమస్యలలో వారు సహాయపడవచ్చని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇటీవల, ధనుష్ స్వచ్ఛంద సంస్థ వరుసగా అనేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా, అక్టోబర్ 15, 2026న, ఫ్యాన్ క్లబ్‌ను స్వచ్ఛంద సంస్థగా మార్చి, ఒక జెండా , లోగోను ఆవిష్కరించారు.ని తర్వాత, అక్టోబర్ 18, 2026న జరిగిన మహిళా బృంద నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న 3,000 మందికి పైగా మహిళా నిర్వాహకులకు ఒక్కొక్కరికి 20 గ్రాముల వెండి దీపాన్ని బహూకరించారు. దీని తర్వాత, జనవరి 2027 నుండి మొత్తం 234 నియోజకవర్గాలలో 10వ, ప్లస్ 2 విద్యార్థుల కోసం ఏసీ సౌకర్యాలతో ఉచిత ట్యూషన్ కేంద్రాలను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా, ఆయన ఢిల్లీలోని ప్రముఖులను కలిశారని, కొత్త పార్టీకి పేరు నమోదు చేశారని వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిలో ఏదీ అధికారికంగా ధృవీకరించబడలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్, రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ముందు, తన అభిమాన సంఘాలను 'విజయ్ మక్కల్ ఉద్యమం'గా మార్చి ప్రతి జిల్లాలో సంక్షేమ సహాయం అందించారు. ఆ తర్వాత, ఆయన పార్టీని ప్రారంభించి, తాను పోటీ చేసిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ధనుష్ కూడా అభిమాన సంఘాన్ని ఒక ఉద్యమంగా మార్చడం, నియోజకవర్గాల వారీగా నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం, ప్రజా సంక్షేమ పనుల్లో నిమగ్నమవడం వంటి అదే మార్గాన్ని అనుసరించడం ప్రారంభించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తన రాజకీయ ప్రవేశంపై ధనుష్ ఇప్పటివరకు స్పందించలేదు.



11 సినిమాలతో మొదలై.. స్పెషల్ సాంగ్స్‌తో సెన్సేషన్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకునే హీరోయిన్లు కొందరైతే.. గ్లామర్‌తో పాటు స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకునే భామలు మరికొందరు. ముఖ్యంగా ఒకప్పుడు హీరోయిన్‌గా సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ఐటమ్ సాంగ్స్‌తో ప్రేక్షకులకు మరింత దగ్గరైన నటీమణులు చాలామంది ఉన్నారు. అలాంటి వారిలో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా ఒకరు. సినిమాల కంటే ప్రత్యేక పాటలు, గ్లామరస్ లుక్స్, సోషల్ మీడియా పోస్టులతో ఎక్కువగా వైరల్ అవుతుంది. ఊర్వశి రౌటేలా పేరు వినగానే చాలామందికి గుర్తొచ్చేది ఆమె గ్లామరస్ లుక్స్. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ, అందాల పోటీల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది.చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న సమయంలోనే ప్రత్యేక పాటల్లో కనిపించడం ప్రారంభించింది. హసీనో కా దీవానా, బాస్ పార్టీ, వైల్డ్ సాలా, కల్ట్ మామా వంటి పాటల్లో తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సౌత్ ఇండియన్ సినిమాల్లో చేసిన స్పెషల్ అపియరెన్స్‌లు ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. తెలుగు ప్రేక్షకులకు కూడా ఊర్వశి సుపరిచితమే. వాల్తేరు వీరయ్య సినిమాలో బాస్ పార్టీ పాటతో పాటు ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో ప్రత్యేక పాటలు, పాత్రల్లో కనిపించింది. బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలోనూ కీలక పాత్ర పోషించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఊర్వశి కెరీర్‌ను గమనిస్తే ఆమె కేవలం ఐటమ్ సాంగ్స్‌కే పరిమితం కాలేదని తెలుస్తుంది. జేఎన్‌యూ: జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ,





రామ్ చరణ్, సుకుమార్ సినిమా ముహూర్తం ఫిక్స్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , సక్సెస్ ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ '=జ 17' (వర్కింగ్ టైటిల్). ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో ఆసక్తి తారాస్థాయికి చేరింది. అంతేకాదు కొన్ని రోజులుగా ఈ మూవీకి సంబంధించి ఎన్నో విషయాలు అటు ఫిల్మ్ వర్గాల్లో, ఇటు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది. మరుసటి రోజు నుంచే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు టాక్.కాగా, సినిమా పూజా కార్యక్రమానికి కొన్ని గంటల ముందు దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతూ మెగా ఫ్యాన్స్‌లో జోష్ నింపుతోంది. "సుక్కు భార్యగా ఈ ప్రాజెక్ట్ విషయంలో నేను ఎంతగానో గర్వపడుతున్నాను. ఆయన ఈ స్క్రిప్ట్ కోసం పడ్డ కష్టం, వెచ్చించిన సమయం నాకు తెలుసు. అందరికీ ఇష్టమైన ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం చాలా ప్రత్యేకమైన విషయం. ఈ ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలనుకుంటున్నాను" అంటూ తబిత తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. అంతేకాకుండా రామ్ చరణ్, సుకుమార్‌లకు ఎలివేషన్ ఇస్తూ ఆమె షేర్ చేసిన వీడియోకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ యాడ్ చేయడం విశేషం.ఈ సినిమాకు సంబంధించి టెక్నీషియన్ల విషయంలోనూ ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ సినిమాలన్నింటికీ దేవిశ్రీ ప్రసాద్ (ణవజఱు ూతీఅ్రాతీుఖ్యిఽ) సంగీతం అందించగా.. ఈ చిత్రానికి మాత్రం ఆయన స్థానంలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాధ్యతలు చేపట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్

ఆమె అందమే వేరయా.. వయసు పెరుగుతున్న చెక్కు చెదరని సౌందర్యం..

దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్‌స్టార్'గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల తార నయనతార గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దశాబ్దాలుగా టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని భాషల్లోనూ స్టార్ హీరోల సరసన నటిస్తూ తన హవా కొనసాగిస్తున్నారు. కేవలం సినిమాల పరంగానే కాకుండా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నయన్.. తన లేటెస్ట్ ఫొటోషూట్స్, వ్యక్తిగత విశేషాలను అభిమానులతో పంచుకుంటూ అభిమానులకు దగ్గరగా ఉంటారు.తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసింది. అటు కోలీవుడ్‌లో 'మాయ', 'నానుమ్ రౌడీ దాన్', 'అరమ్' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూ తనకంటూ సపరేట్ మార్కెట్ సృష్టించుకున్నారు. కేవలం సౌత్ ఇండస్ట్రీకే పరిమితం కాకుండా, బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సరసన 'జవాన్' చిత్రంతో హిందీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ సృష్టించారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను

భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..



టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com